నమస్తే తెలంగాణ
వరంగల్
రూరల్
వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 13°
గురువారం 04, జనవరి 2018 ntnews.com ntwglrl.com పేజీలు : 16

కిక్కే కిక్కు..!



- మద్యం విక్రయాల్లో కొత్త ఒరవడి
- గుడుంబా నియంత్రణతో చీప్ లిక్కర్ అమ్మకాలు
- జిల్లాలో 50శాతం పెరిగిన లిక్కర్ వినియోగం
- మీడియం, ప్రీమియం బ్రాండ్లలోనూ కనిపించిన వృద్ధి..
- ఆబ్కారీశాఖ గణాంకాల్లో ఆసక్తికర అంశాలు

- వివరాలు 11లో

గుడుంబాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో జిల్లాలో వీటి విక్రయాలు తగ్గుముఖం పట్టాయి.. ఈ మహమ్మారికి అలవాటు పడినవారు మాత్రం గుడుంబాకు ప్రత్యామ్నాయంగా చీప్‌లిక్కర్‌ను ఎంచుకుని ఎంచక్కా తాగేస్తున్నారు. కొన్ని మద్యం తయారీ సంస్థలు కూడా రూ.30కే 90మిల్లీలీటర్ల బాటిళ్లను అందుబాటులోకి తెచ్చాయి. దీంతో మద్యం విక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడిచిన ఏడాది కాలంలో వీటి అమ్మకాలు విపరీతంగా పెరగడం అధికారులను విస్మయానికి గురి చేస్తోంది. 2016 డిసెంబర్‌లో చీప్‌లిక్కర్ అమ్మకాలు కేవలం 503 బాక్సులు మాత్రమే.. 2017 డిసెంబర్ నెలలో 1,476 బాక్సుల మద్యం తాగేశారు. ఇందులో నర్సంపేటలో 193శాతంపెరుగుదల ఉంది. పరకాల, వర్ధన్నపేట ప్రాంతాల్లోనూ వీటి అమ్మకాలు పెరిగినట్లు అధికారులు గుర్తించారు. చీప్ లిక్కర్‌కు ధర తక్కువ ఉండటంతో దీన్ని తాగేందుకు మద్యంప్రియులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

-వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

తెలంగాణ గురుకులాలు ఆదర్శం

- విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం అవసరం
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- విద్యార్థినులకు ఆరోగ్య పరిశుభ్రత కిట్స్ పంపిణీ

16



హడలెత్తించిన కలెక్టర్ ఆమ్రపాలి

- పలు శాఖల అధికారుల పని తీరుపై ఆగ్రహం
- ఎమ్మెల్యే చల్లాతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష -3లో

ప్రయాణం సులభం..

- తాడ్వాయిలో ఆర్టీసీ టోల్‌గేటు..
- మేడారం జాతరకు ఆర్టీసీ మహా ప్రణాళిక
- 10గేట్ల నుంచి మూడు నిమిషాలకు పది బస్సులు
- ఆర్ఎం సూర్యకిరణ్



-మధ్యపేజీలో..



పల్లె ప్రగతి పరవశించె..!

- మంగళ వారిపేటకు తాగు, సాగునీటి సమస్య పరిష్కరిస్తా
- మే 31నాటికి ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు
- జీపీల ఏర్పాటుతోనే తండాల అభివృద్ధి
- అడుగడుగునా పెద్దికి నీరాజనం -11లో

అక్రమ నిర్మాణాల జోరు..!


కాల్వ కట్ట పక్కనే నిర్మాణాలు


నెక్కొండ రోడ్డులో సెట్‌బ్యాక్ లేకుండానే నిర్మాణాలు

నర్సంపేట, నమస్తేతెలంగాణ: నర్సంపేట నగర పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. యథేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నా.. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలున్నాయి. ప్రధానరోడ్లు, అంతర్గత రహదారులను ఆక్రమిస్తూ, సెట్‌బ్యాక్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. ప్లాన్‌లో ఒక రకంగా ఉంటుండగా.. నిర్మాణం మరో విధంగా చేస్తున్నారు. నగర పంచాయతీలో అనుమతులు రాకుండానే నిర్మాణాలు జరుగుతున్నా.. అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు..

నర్సంపేట పట్టణం 20వార్డుల పరిధిలో సెట్‌బ్యాక్ లేకుండా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ విషయం గతంలో పాలకమండలి సభ్యులు నగర పంచాయతీ సమావేశంలో సభ దృష్టికి తీసుకెళ్లారు. డబ్బులు ఇచ్చిన వారి ఇళ్లను నిర్మించుకోవడానికి పర్మిషన్ ఇస్తున్నారని, డబ్బులు ఇవ్వని వారివి కూలగొడుతున్నారని సభ్యులు ఆరోపించారు. అయితే ప్రధానంగా మాధన్నపేట పెద్దకాల్వ, మిట్ట కాల్వలు పట్టణంలో నుంచి ప్రధానంగా వెళ్తున్నాయి. ఆ కాల్వలకు సంబంధించిన ఇరువైపుల ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురై నిర్మాణాలు చేస్తున్నారు. కాల్వలకు, రోడ్లకు సెట్‌బ్యాక్ లేకుండానే నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. రోడ్లకు ఇరువైపులా నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ అయి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. కానీ, వాటిని అధికారులు, యజమానులు పట్టించుకోవడం లేదు. సెట్‌బ్యాక్ లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నా వాటిని అడ్డుకోవడం లేదు. కొందరు ఇళ్ల మెట్లు, గద్దెలు, రేకులషెడ్లు రహదారులను ఆక్రమించి నిర్మిస్తున్నారు.

ఫుట్‌పాత్‌ల వద్దే నిర్మాణాలు..

పట్టణంలో ఫుట్‌పాత్‌ల మచ్చుకూ కనిపించడం లేదు. రోడ్డుపక్కన ఉన్న ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఇళ్లు, మెట్లు నిర్మిస్తున్నారు. నర్సంపేటలోని ప్రభుత్వ స్థలాలు 111, 702 వంటి చోట్ల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నా.. అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను కొంత కాలం నిలిపి వేశారు. తిరిగి యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ స్థలంలో నగర పంచాయతీ ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు. కానీ, నగర పంచాయతీ అధికారులు నిబంధనలు తోసిరాజని నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం అనుమానాలకు తావిస్తోంది. అంతేకాదు, రెవెన్యూ, నగర పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణాలను నిలిపినట్లే నిలుపుతూ మామూళ్లు ముట్టజెప్పగానే తిరిగి ప్రారంభిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ స్థలంలో నగరపంచాయతీ అనుమతులు ఎలా ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్లు ఆక్రమించిన వారిలో ధనవంతులు, డాక్టర్లు, లెక్చరర్లు, వ్యాపారులూ ఉన్నారు. వీరు అధికారులకు డబ్బు ముట్టజెప్పి నిర్మాణాలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి..


సర్వే నంబర్ 702లో నిర్మాణాలు

డబ్బులిస్తేనే అనుమతులు..

ప్రభుత్వ, ప్రైవేట్ స్థలమైనా డబ్బులిస్తే అనుమతులు ఇస్తున్నారు.. లేదంటే అంతే సంగతులు.. నగర పంచాయతీ పరిధిలో పలు వ్యవసాయ భూముల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. వాటికి అనుమతులు ఇవ్వాల్సి వచ్చిన సందర్భంలో రోడ్లు ఉన్నాయా..! లేదా అని పట్టించుకోకుండా అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ఇలా పట్టణంలో అనుమతి లేకుండా ఎన్నో నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

మోటార్ల తొలగింపు


అక్రమ మోటార్లను తొలగిస్తున్న సిబ్బంది

ఖానాపురం, జనవరి03: పాకాల ఆయకట్టు సంగెం కాల్వకు అక్రమంగా అమర్చిన మోటార్లను తొలగించినట్టు ఐబీ డీఈ సుదర్శన్‌రావు తెలిపారు. మనుబోతులగడ్డ శివారులోని సంగెం కాల్వకు రైతులు అమర్చుకున్న 100కు పైగా మోటార్లను బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగెం-2కు యాసంగి ఖరారు చేసినందున సంగెం-1 రైతులు ఎవరూ సాగు చేయవద్దన్నారు. రైతులు అక్రమ సాగుకు పాల్పడుతున్నారనే సమాచారం మేరకు మోటార్లతో పాటు స్టార్టర్లను తొలగించినట్టు తెలిపారు. ఇప్పటికైనా రైతులు అక్రమ సాగును మానుకోవాలని కోరారు. లేని పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ సిరిమల్ల శృతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మనోహరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

నడికూడలో దొంగతనం

పరకాల, నమస్తేతెలంగాణ: పరకాల మండలం నడికూడలో దొంగతనం మంగళవారం రాత్రి జరిగింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నడికూడ గ్రామానికి చెందిన చింతపల్లి భీమ్‌రావు తండ్రి వెంకట్రావ్ ఇటీవల మరణించాడు. పూజారుల సూచన మేరకు భీమ్‌రావు శాస్త్రబద్ధంగా ఇల్లు వదిలి సమీపంలోని ఓ చిన్న గుడిసెలో ఉంటున్నాడు. భీమ్‌రావు భార్య భాగ్యమ్మ అమెరికాలోని కూతురు దగ్గరకు వెళ్లింది. కుమారుడు బెంగూళురులో ఉద్యోగం చేస్తున్నాడు. ఇంట్లో ఉండాల్సిన భీమ్‌రావు గుడిసెలో ఉండటాన్ని గమనించిన దొంగలు మంగళవారం రాత్రి తలుపుల బద్దలు కొట్టి ఇంట్లోని తులంన్నర బంగారం, రూ.20వేల విలువైన ఐపాడ్‌ను ఎత్తుకెళ్లారు. బుధవారం ఉదయాన్నే గమనించిన భీమ్‌రావు పరకాల పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పెద్దఎత్తున సొమ్ములు దొంగిలించినట్లు ప్రచారం జరగడంతో ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర, సీఐ జానీ నర్సింహులు, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

వసంతాపూర్ మొద్దుల చెరువు ఆక్రమణ

- **హద్దులు పెట్టాలని తహసీల్దార్‌కు ఆయకట్టు రైతుల వినతి**

శాయంపేట, జనవరి 3: శాయంపేట మండలం వసంతాపూర్ శివారులో ఉన్న మొద్దుల చెరువుశిఖం భూములు ఆక్రమణకు గురయ్యాయి. అక్రమంగా శిఖంలో సాగు చేసుకుంటున్నారని శిఖం భూములను గుర్తించి హద్దులు పెట్టాలని గ్రామ ఆయకట్టు రైతులు ఇటుకాల పాపారావు, అబ్బోజు వెంకట్రాంనర్సయ్య, ఎండీ ఉస్మాన్ తహసీల్దార్ వెంకటభాస్కర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వసంతాపూర్ మొద్దుల చెరువు శిఖం భూములను అక్రమించి సాగు చేసుకుంటున్నారని చెప్పారు. చెరువు శిఖాన్ని సర్వే చేయించి హద్దులు పెట్టాలని తహసీల్దార్‌ను కోరినట్లు చెప్పారు. ఇరవై ఏండ్లుగా చెరువు శిఖం భూములు పూర్తిగా అన్యాక్రాంతమైనట్లు తెలిపారు. చెరువుకు రెండవ షెట్టర్ తూము సరిగ్గా లేనందున రెండు నెలల నుంచి రెండు మోటార్ల ద్వారా నీరు వృథాగా పోతున్నట్లు చెప్పారు. శిఖం భూముల్లో హద్దులను ఏర్పాటు చేయడంతో పాటు షెట్టర్‌ను మరమ్మతు చేయించి నీటి వృథాను అరికట్టాలని కోరారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్‌అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్యపూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కోరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మకతకు గుర్తింపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


నర్సంపేట రూరల్ : పర్శనాయక్‌తండాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

నర్సంపేట రూరల్ : తెలంగాణ రైతాంగానికి 24 గంటల విద్యుత్ అందించడాన్ని హర్షిస్తూ బుధవారం మండలంలోని నాగుర్లపల్లి గ్రామ శివారు పర్శనాయక్‌తండాలో టీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి కొర్ర గవర్‌సింగ్‌నాయక్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు విద్యుత్ సమస్యతో అనేక కష్టాలు పడ్డారన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతాంగానికి 24గంటల కరంట్ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కొర్ర రుక్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొర్ర వీరన్న, రవీందర్, మణిరాం, సాంబయ్య, నర్సమ్మ, సామ్య, మంగ్య, లాల్‌సింగ్, కమలమ్మ, గుగులోతు లచ్చిరాం, కొర్ర రాజ్‌కుమార్, సమ్ములు, సమ్మయ్య, విజయ, మల్లమ్మ పాల్గొన్నారు.

అమీనాబాద్ గ్రామంలో..

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్‌లో సీఎం చిత్రపటానికి రైతులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల నాయకుడు బాల్నె వెంకన్న పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడం అభినందనీయమన్నారు. రైతుల పక్షాన నిలబడిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ అమ్మ రాజేశ్, నాయకులు మురహరి రవి, జాగృతి యూత్ మండల ఉపాధ్యక్షుడు గుండెబోయిన రమేశ్, శీలం శంకర్, రవి, బుర్రి యాదగిరి, రైతులు పోతు వీరన్న, అమ్మ స్వామి, కుండె రాములు, మునుకుంట్ల సారయ్య, ఇస్లావతు రాంధన్, బాల కొంరు, రామయ్య, మోతీలాల్, బిక్యా, రవి, మల్లయ్య, భాస్కర్, అల్లావలీ, ప్రశాంత్, పూల్‌శంకర్ పాల్గొన్నారు.


చెన్నారావుపేట : అమీనాబాద్‌లో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బాల్నె వెంకన్న, రైతులు


టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తూ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఏబీవీపీ నుంచి టీఆర్‌ఎస్‌లో చేరిక

ఆత్మకూరు, జనవరి 03 : మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన ఏబీవీపీ సీనియర్ నాయకుడు నాగనబోయిన కోటి బుధవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయనకు పార్టీ కండువాను కప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్, టోని, దామోదర్, రవి, శ్రావన్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి కాంతాల కేశవరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు సావురే రాజేశ్వర్‌రావు, జాగృతి యూత్ నియోజకవర్గ కన్వీనర్ సుమన్, సట్లపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తించిన ఆమ్రపాలి..!

- పలు శాఖల అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం
- ఎమ్మెల్యే చల్లాతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష

పరకాల, నమస్తేతెలంగాణ : పరకాల నియోజకవర్గంలోని అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యేతో కలిసి తన చాంబర్‌లో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి పలు శాఖల అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖతో పాటు పలు శాఖల అధికారులను పెండిగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారుల పనితీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం తర్వాత పెద్ద ఎత్తున జరిగే అగ్రంపహాడ్ జాతరపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఒకింత అసహనం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే దేవాదాయ శాఖ ఏసీకి కలెక్టర్ ఫోన్ చేశారు. శాఖాపరంగా అగ్రంపహాడ్ జాతర ప్రాధాన్యత పేర్కొంటూ భక్తుల సౌకర్యార్థం కావాల్సిన పనుల నిధులకు ప్రతిపాదనలు ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. జాతర దగ్గర పడుతున్న దృష్ట్యా 24 గంటల్లో ప్రతిపాదనలు పంపి, ఇప్పటి వరకు పంపకపోవడానికి గల కారణాలతో వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు సిద్ధం చేసిన రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు ఫైల్‌ను వెంటనే పరిశీలించి ప్రభుత్వానికి పంపాలని జేసీ హరితను ఆదేశించారు. కాగా, పరకాల నగర పంచాయతీపై సమీక్షిస్తున్న సమయంలో కమిషనర్ జోనా వివరాలు చెప్పలేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వివరాలు లేకుండా ఎలా వచ్చారని ప్రశ్నించారు. మరోసారి పూర్తి వివరాలతో రావాలని ఆదేశించారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు

పరకాల నియోజకవర్గంలోని గ్రామాలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆమ్రపాలి కాటా ఈ నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని పెద్దాపూర్‌కు 60, నీరుకుళ్ల గ్రామానికి 100 ఇళ్లను కేటాయించారు. అలాగే, కటాక్షపూర్ గ్రామానికి 60, వెంకటాపూర్, ల్యాదళ్ల, సింగరాజుపల్లి గ్రామాలకు 204 గృహాలను కేటాయించారు. గవిచర్లకు 150, పరకాల నగరపంచాయతీ పరిధిలో 400, కొనాయి మాకులకు 30 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేశారు. నిజమైన లబ్ధిదారులకు వాటిని అందజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.


కలెక్టర్ ఆమ్రపాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్న రామకృష్ణమాచార్యులు

రాయపర్తి, జనవరి 03 : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వేదపండితుడు, మండలంలోని సన్నూరు వెంకటేశ్వరస్వామి ఆలయ అనువంశిక పూజారి, రాయపర్తి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఆరుట్ల రామకృష్ణమాచార్యులు రాష్ట్రస్థాయి సావిత్రీబాయి పూలే అవార్డును అందుకున్నారు. పూలే జయంతి సందర్భంగా బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణమాచార్యులకు సావిత్రీబాయి పూలే ప్రజాసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు సమక్షంలో ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణమాచార్యులను మండలంలోని నాయకులు, ప్రజలు అభినందించారు.


అవార్డు అందుకుంటున్న రామకృష్ణమాచార్యులు

కానిస్టేబుల్ కన్నె రాజుకు..

ఖానాపురం,జనవరి03: మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కన్నెరాజు బుధవారం హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో సావిత్రీబాయి పూలే వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జంపాల కృష్ణమూర్తి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కన్నె రాజు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను తనకు ఈ అవార్డు వచ్చినట్లు తెలిపారు.



సావిత్రీబాయి పూలే అడుగుజాడల్లో నడవాలి

- జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి
- గీసుగొండలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

గీసుగొండ, జనవరి 03 : సావిత్రీబాయి పూలే అడుగుజాడల్లో నేటి ఆడపిల్లలు నడవాలని డీఈవో నారాయణరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి డీఈవో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చదువు కోసం సావిత్రీబాయి పూలే చేసిన సేవలను మరువలేనివన్నారు. ఆడపిల్లలు చదువుకోవాలని 19వ శతాబ్దంలోనే పోరాటం చేసిన మహనీయురాలని ఆయన గుర్తు చేశారు. ఆడపిల్లలకు చదువు ప్రాముఖ్యాన్ని తెలియజేస్తూ ఆనాటి ప్రతికూల పరిస్థితుల్లో ధైర్యంగా ముందుకు వచ్చి పాఠశాలలను నడిపిందన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరుగాంచిందని చెప్పారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, ఎంఈవో సుజన్‌తేజ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, తీగల సుజాత, రమాదేవి, కుమారస్వామి, ఆశోక్‌బాబు పాల్గొన్నారు.


గీసుగొండ జెడ్పీ హైస్కూల్‌లో మాట్లాడుతున్న డీఈవో నారాయణరెడ్డి

ఎమ్మెల్యే ఎర్రబెల్లిని కలిసిన నాయకులు

రాయపర్తి, జనవరి 03 : పర్వతగిరి మండల కేంద్రంలోని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాసంలో ఆయనను మండల టీఆర్‌ఎస్ నాయకులు బుధవారం కలిశారు. ఎర్రబెల్లి మాతృమూర్తి ఆదిలక్ష్మి సంవత్సరీకం సందర్భంగా మండల నాయకులు ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. అనంతరం ఆదిలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దయాకర్‌రావును అతని సోదరులను కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, నాయకులు రంగు కుమార్, చిర్ర వెంకన్న, తౌడిశెట్టి రామారావు, సుదర్శన్ తదితరులు ఉన్నారు.





చెన్నారావుపేట : నివాళులర్పిస్తున్న గోగుల ప్రభాకర్‌రెడ్డి



ఖానాపురం : పూలమాల వేస్తున్న ఎంఈవో పూర్ణచందర్‌రావు



దుగ్గొండి : మహిళలను సన్మానిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయం

నర్సంపేట, నమస్తేతెలంగాణ : సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయమని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తిని చంద్రమౌళి అన్నారు. బుధవారం నర్సంపేటలోని కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను అక్షరాస్యులుగా చేసి, వారిని చైతన్యపర్చడానికి పూలే కృషి చేశారన్నారు. దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలిగా కొనసాగారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జీ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు గజానన్, సూర్యారావు, పార్వతి, ఉమారాణి, సుజాత, డాక్టర్ నవీన్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ అరుణకుమారి, వెంకన్న, వెంకటయ్య, పూర్ణచందర్, కిశోర్, రాధిక పాల్గొన్నారు.అలాగే, ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఎల్‌హెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్, గిరిజన ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ నాయకుడు తేజావతు వాసునాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ, ఎంపీటీసీ శంకర్‌నాయక్, అంగోతు భద్రయ్య పాల్గొన్నారు. అలాగే, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కూడా పూలే జయంతి నిర్వహించారు. హన్మకొండ శ్రీధర్, గుర్రం అజయ్, డ్యాగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని మగ్దుంపురంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో పూలే చిత్రపటానికి సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రంలో ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో, బాపునగర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, సర్పంచ్ కోన్‌రెడ్డి అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అంగోతు కాంతమ్మ, బాలు, ఉపసర్పంచ్ ఇస్లావతు రజిత, రాజన్ననాయక్, కస్తూర్బా ఎస్‌వో రజిని, హెచ్‌ఎం అంగోతు భద్రయ్య, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అశోక్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, వార్డు సభ్యుడు పెండ్యాల సదానందం, ఉపాధ్యాయులు ఈర్య, విజయ, ప్రభాకర్, ఫయాజోద్దీన్, విద్య పాల్గొన్నారు.

ఖానాపురం : స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మండలంలోని అశోక్‌నగర్‌లోని కస్తూర్బా, టీటీడబ్ల్యూఆర్ఎస్‌లో పూలే చిత్రపటానికి ఎంఈవో పూర్ణచందర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముంజల సాయిలు, హెచ్‌ఎం రహమాన్, ఎస్‌వో జ్యోతి, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు రఘుపతి పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో దళిత సాహిత్య జాతీయ అకాడమీ ఆధ్వర్యంలో, తిమ్మంపేట జెడ్పీ స్కూల్‌లో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సుకినె రజితారాజేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులను సత్కరించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముస్లిం నాయకులు

ఎంపీజే ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట,నమస్తేతెలంగాణ: మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీజే డివిజన్ అధ్యక్షుడు షేక్ జావిద్, ఎండీ సమాల్, మిర్జామసూద్, అలీ బేగ్, సంధాని, చాంద్‌పాషా, యాకూబ్, అరాఫత్, సమీర్, జాఫర్, అంకూస్, పవన్, రాజేశ్వర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



ఇనుప మెట్లను ప్రారంభిస్తున్న అసోసియేషన్ బాధ్యులు

గాంధీ విగ్రహానికి మెట్లు ఏర్పాటు

ఖానాపురం, జనవరి03 : మండలంలోని బుధరావుపేటలో గాంధీ విగ్రహానికి బుధవారం గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ బాధ్యులు మెట్లను ఏర్పాటు చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ విగ్రహానికి గతంలో మెట్లు లేకపోవడంతో వివిధ కార్యక్రమాల నిర్వహణ సమయంలో ఇబ్బందులు ఏర్పడేవన్నారు. దీంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా మెట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నల్లగుంట్ల వెంకట్రాంనర్సయ్య, రంజాన్ అలీ, జైపాల్‌రెడ్డి, యాకన్న, సలీం, కృష్ణ, రజినీకాంత్, ప్రభాకర్, రాజు, యాకుబ్‌పాష, మహిపాల్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల గుంతలు తీసిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

చెన్నారావుపేట, జనవరి03 : మండలంలోని లింగగిరి గ్రామంలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు క్యాంపులో భాగంగా రెండో రోజు మరుగుదొడ్ల కోసం గుంతలు తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మనపెల్లి గణేశ్ మాట్లాడుతూ వలంటీర్లు గ్రామంలో మరుగుదొడ్ల కోసం గుంతలను తీసీ గ్రామస్తులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపీవో జాకబ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఉపసర్పంచ్ మల్లం సాగర్, కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పెండెం రాజేష్, అధ్యాపకులు మహ్మద్ నిజామోద్దీన్, కాసుల రామ్మోహన్‌చారి, కొంకాల గౌతమ్, ఆడెపు చందు తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని మగ్దుంపురం గ్రామంలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సర్పంచ్ కోన్‌రెడ్డి అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అంగోతు కాంతమ్మ, బాలు ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి నర్సయ్య, ఉపసర్పంచ్ ఇస్లావతు రజిత, రాజన్ననాయక్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సదాశివ, ఎస్ఎంసీ చైర్మన్ సతీశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్, అధ్యాపకులు రవి, శ్రీనివాస్, కర్ణాకర్, సీనియర్ వలంటీర్లు రవి, రాజ్‌కుమార్, రాకేశ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



లింగగిరిలో మరుగుదొడ్ల గుంతలను తీస్తున్న వలంటీర్లు

వనభోజనాలకు తరలిన యాదవులు

చెన్నారావుపేట, జనవరి 03: మండలంలోని అమీనాబాద్ గ్రామంలో యాదవ కులస్తులంతా బుధవారం వనభోజనాలకు తరలివెళ్లారు. తమ ఆరాధ్యదైవమైన బీరన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. జీవాలను సల్లగా చూడాలని కోరుతూ ఏటా శీతాకాలంలో వనభోజనాలకు వెళతారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు దయ్యాల పెద్దసాంబయ్య, మరాటి సాంబయ్య, అమ్మ స్వామి, బుర్రి మల్లయ్య, కంకల ఐలమ్మ, హైమ, పోత రాజు కల్యాణి, లక్ష్మి, దయ్యాల దేవకమ్మ తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నర్సంపేట రూరల్, జనవరి 03 : మండలంలోని రాజుపేట శివారు గార్లగడ్డతండాకు చెందిన బాదావత్ చంద్య(65) బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబాన్ని టీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు ఎంపీపీ బాదావత్ భద్రమ్మ, మాజీ ఎంపీటీసీ బాదావత్ వీరన్న, సర్పంచ్ భూక్య ధర్మి, టీఆర్ఎస్ నాయకులు వారిని ఓదార్చారు.

నర్సంపేట

ntnews.com ntwglrl.com

జీపీ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పరిశీలన

నర్సంపేట రూరల్, జనవరి03 : మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం సర్పంచ్ భూక్య ధర్మి, ఉప సర్పంచ్ నూనె లక్ష్మి పలువురు వార్డు సభ్యులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం జరిగే ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎంపీ అజ్మీర సీతారాంనాయక్, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ తదితరులు పాల్గొననున్నారు. ఈ మేరకు జీపీ ఆవరణంలో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. అదే రోజు గ్రామంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పల్లె ప్రగతి కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.

'పల్లె ప్రగతిని విజయవంతం చేయాలి'

నర్సంపేట రూరల్, జనవరి03: పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండో విడత చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్ కోరారు. బుధవారం రాత్రి మండలంలోని ఇటుకాలపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం రాత్రి ఇటుకాలపల్లిలో పెద్ది పల్లె నిద్ర చేస్తారని, శుక్రవారం ఉదయం ఇటుకాలపల్లిలో, మధ్యాహ్నం రాజుపేటలో, సాయంత్రం ముత్తోజిపేట గ్రామాల్లో పల్లె ప్రగతి యాత్ర కొనసాగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ సున్నం కొమ్మాలు, ఎంపీటీసీ కట్ల సుధాకర్‌గౌడ్, నాయకులు తాళ్లపెల్లి రాంప్రసాద్, బానోతు కిషన్, రమేశ్, సొసైటీ డైరెక్టర్ రాజమౌళి, సంపత్, ఎండీ రహీమోద్దీన్, శ్రీను, రామాచారి పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో రమాదేవి

'గ్రామాలు ఓడీఎఫ్ లక్ష్యాన్ని చేరుకోవాలి'

నర్సంపేట రూరల్, జనవరి03: మండలంలోని అన్ని గ్రామాలు ఓడీఎఫ్ లక్ష్యాన్ని చేరుకోవాలని ఎంపీడీవో రమాదేవి సూచించారు. బుధవారం మండలంలోని రాజపల్లి, దాసరిపల్లి, కమ్మపల్లి, చంద్రయ్యపల్లి, భాంజీపేట గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నామాల భాగ్యమ్మ, వల్లాల ఉషశ్రీ, విజయ, భాషబోయిన సాంబక్క, పంచాయతీ కార్యదర్శులు వీరేశ్, శివకృష్ణ, జనార్దన్, వీవో సంఘం సభ్యులు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మంపేటలో పనులు పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

'వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

దుగ్గొండి, జనవరి03 : గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తిమ్మంపేట సర్పంచ్ నరహరి రమాదేవిభాస్కర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని నారాయణతండా, తిమ్మంపేట, మహ్మదాపురం, మర్రిపల్లి గ్రామాల్లో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణా పనులను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకోని వారి ఇంట్లో ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సౌడారపు సారంగపాణి, డ్యాగం రాజేందర్, ఎల్ భాస్కర్, ఈవోపీఆర్డీ కాజామైనోద్దీన్, ఏపీఎం రాజ్‌కుమార్, కార్యదర్శి రమేశ్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నుంచి శివకుమార్ బహిష్కరణ

నెక్కొండ, జనవరి03 : టీఆర్ఎస్ పార్టీ నుంచి మండల కేంద్రానికి చెందిన బండి శివకుమార్‌ను బహిష్కరిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గుంటుక సోమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివకుమార్ ఇటీవల నూతన సంవత్సరం సందర్భంగా ఆవిష్కరించిన వాల్‌పోస్టర్‌లో పార్టీ సీనియర్ నాయకులను అవమానపర్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఈ మేరకు అతడిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ విధి విధానాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, లేకుంటే బహిష్కరణ వేటు తప్పదని హెచ్చరించారు.


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన

రాయపర్తి, జనవరి 03: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలపై మండల ప్రత్యేకాధికారి నిర్మల ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం మండలంలోని అవ్వసులకుంట తండా, సూర్య తండా, బందన్‌పల్లి, సన్నూరు గ్రామాల్లో అధికారులు ఇంటింటికీ తిరుగుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకునేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మోజెస్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు మూడు సుజాత, మునావత్ దేవి, కొడగాని ఉమ, గూబ యాకమ్మ, ఈజీఎస్ ఏపీవో ఫాతిమామేరి, ఫీల్డ్ అసిస్టెంట్లు అశోక్, రాంచందర్, బాలాజీ, సారంగపాణి, ప్రభాకర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి తప్పని సరి

ఆత్మకూరు : ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డిని నిర్మించుకుంటేనే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని, అపుడే అభివృద్ధి సాధ్యమౌతుందని ఎంపీడీవో నర్మద అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలన్నీ మారినప్పుడే ఆ గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.12 వేలు అందజేస్తోందని అన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో హద్దు రాళ్ల తొలగింపు

దామెర : మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 115లో 2-01ఎకరాలకు మండల రెవెన్యూ అధికారులు ఇటీవల హద్దు రాళ్లను ఏర్పాటు చేయగా వాటిని గుర్తు తెలియని వ్యక్తులు తొలగించినట్లు స్థానికులు బుధవారం తెలిపారు. ఇటీవల ప్రభుత్వ భూమికి హద్దులను ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వాటిని పట్టించుకోకుండా హద్దు రాళ్లను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. గ్రామ వీఆర్వో జంగబాబు తొలగించిన హద్దు రాళ్లను పరిశీలించి ఉన్నతాధికారులకు జరిగిన ఘటనపై నివేదిస్తానని తెలిపారు.

'ఆలయ పునరుద్ధరణకు సహకరించాలి'

దామెర, జనవరి 3: మండలంలోని ఒగ్లాపూర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ పనులకు మండల రెవెన్యూ అధికారులు సహకరించాలని సర్పంచ్ కుసుకుంట్ల శారద కోరారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్వే నంబర్ 115లో ఉన్న గుట్టపై వేంకటేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుందని, దాని పునరుద్ధరణ పనులను గ్రామపంచాయతీ చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ముళ్ల పొదలను తొలగించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గుట్టపై హరితహారంలో భాగంగా మొక్కలను నాటుతామని తెలిపారు. భూ సర్వేలో భాగంగా రెవెన్యూ అధికారులు ఈ ప్రదేశంలో ఎటువంటి నిర్మాణాలను చేపట్టవద్దని పేర్కొనడం భావ్యం కాదన్నారు. రెవెన్యూ అధికారుల తీరుపై కలెక్టర్‌కు గతంలో నివేదించినట్లు ఆమె వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సూచన మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. సమావేశంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ జీవన్‌రావు, వెంకటరెడ్డి, చేరాలు, రాజాలు, గోపాల్‌రెడ్డి, రాజు, కారోబార్ శ్రీను పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గీసుగొండ: మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన మంద చిరంజీవి సాక్షర భారత్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ రెండు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. బుధవారం ఆయన కుటుంబాన్ని ఈవోపీఆర్డీ భీంరెడ్డి రవీందర్‌రెడ్డి పరామర్శించి రూ. 4 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట సర్పంచ్ సౌజన్య, ఎమ్మీవో సురేశ్, కార్యదర్శి కూచన ప్రకాశ్ పాల్గొన్నారు.


సంగెం కేజీబీవీలో కేక్ కట్ చేస్తున్న ప్రత్యేకాధికారిణి నీలిమ


బాలికల గురుకులంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

పరకాల, నమస్తేతెలంగాణ: సంఘ సంస్కర్త, దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని పరకాలలో బుధవారం నిర్వహించారు. స్వేరోస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో స్వేరోస్ నాయకులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే దేశానికి చేసిన సమాజ సేవలను వారు గుర్తు చేశారు. అదేవిధంగా మండలంలోని నడికూడ గ్రామ పాఠశాలలో కూడా సావిత్రీబాయి పూలే జయంతిని ప్రధానోపాధ్యాయుడు పట్టాభి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం: చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలు సంగెం కేజీబీవీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేకాధికారిణి నీలిమ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు,మూఢనమ్మకాలు, బాలికల విద్య కోసం చేసిన కృషిని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్వేరోస్ మండల ఇన్‌చార్జి గద్దల వినోద్ కుమార్, చంద్రకాంత్, ఏలియా, సురేశ్, రాజు,వంశీ, అఖిల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని పలు పాఠశాల్లో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. శాయంపేటలోని బాలికల సోషల్‌వెల్ఫేర్ గురుకులం, పెద్దకోడెపాక ఉన్నత పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతిని జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొడెం శ్రీనివాస్, హెచ్‌ఎం. బద్దం సుదర్శన్‌రెడ్డి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. దేశంలోని మహిళా విద్యకు దిశను చూపిన మహనీయురాలని కొనియాడారు. అనంతరం గురుకులంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

'అక్రమాల నిరోధానికే ఈ-పాస్ యంత్రాలు'

వర్ధన్నపేట నమస్తేతెలంగాణ (రాయపర్తి), జనవరి 03: వ్యవసాయ శాఖ నేతృత్వంలో రైతాంగానికి అందజేస్తున్న ఎరువులు, విత్తనాల రాయితీల్లో జరుగుతున్న అక్రమాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ-పాస్ యంత్రాలను వినియోగంలోకి తెచ్చిందని టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మార్గం భిక్షపతి అన్నా రు. బుధవారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలలో వ్యవసాయ శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ-పాస్ యంత్రాలను ఆయన సర్పంచ్ సంపత్, సీవో వెంకన్నతో కలిసి ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా ఈ-పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సం క్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రై తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.


ట్యాంక్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కౌసల్య

ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట

వర్ధన్నపేట నమస్తేతెలంగాణ (రాయపర్తి), జనవరి 03: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వర్ధన్నపేట వైస్ ఎంపీపీ మార్గం కౌసల్య తెలిపారు. బుధవారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో సర్పంచ్ సంపత్ ఆధ్వర్యంలో చేపడుతున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

'గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి'

గీసుగొండ, జనవరి 03 : ప్రభుత్వం పంపిణీ చేసిన పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను తప్పక వే యించాలని కార్పొరేటర్ ల్యాదెల్ల బాలయ్య సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని పోతురాజు పల్లి గ్రామంలో బుధవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా ప్రభుత్వం ముందస్తుగా టీకాలను వేయిస్తున్నట్లు తెలిపారు. పశు వైద్యాధికారులు ఇంటింటికీ వెళ్లి పశువులకు టీకాలను వేయాలని కోరారు.


పశువులకు టీకా వేస్తున్న కార్పొరేటర్ బాలయ్య

శాయంపేటలో..

శాయంపేట గ్రామంలో బుధవారం పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఎంపీపీ ముంత కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర చంద్రమౌళి, వైద్యాధికారి రమేశ్, నాయకులు రాజయ్య, బాబురావు, క్రాంతికుమార్,శివకుమార్, రాజు, పూర్ణచందర్, రాజు, జేవీవో నాగరాణి, రాం మోహన్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ అనుబంధ కమిటీ ఎన్నిక

గీసుగొండ, జనవరి 03 : మండలంలోని శాయంపేట గ్రామంలో బుధవారం టీఆర్‌ఎస్ అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు యార బాలకృష్ణ తెలిపారు. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం గ్రామశాఖ అధ్యక్షుడు గాలి అనిల్, ఉపాధ్యక్షుడిగా పంజాల శివసాగర్, ఎన్నికయ్యారు. టీఆర్‌ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొంగర అరుణ్, కార్యదర్శి అజయ్ ఎన్నికయ్యారు. చల్లా యువసైన్యం గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీకాంత్, కార్యదర్శి రవి ఎన్నికయ్యారు. మండలంలో టీఆర్‌ఎస్ పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి టీఆర్‌ఎస్ అనుబంధ కమిటీలను నియామకం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముంత కళావతి, సర్పంచ్ కొంగర చంద్రమౌళి, మండల కోఆప్షన్ మెంబర్ అక్బర్ పాషా, స్థానిక గ్రామపార్టీ అధ్యక్షుడు రవి, నాయకులు రాజయ్య, పూర్ణచందర్, వెంకట్, అజారుద్దీన్ పాల్గొన్నారు.


నూతన కార్యవర్గంతో జిల్లా జాగృతి అధ్యక్షుడు బాలకృష్ణ

రిటైర్డు ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

సంగెం,జనవరి 03 : మండల విశ్రాంత ఉద్యోగుల డైరీని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు అనుభవాలను భావితరాలకు అందజేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భం గా రిటైర్డ్ ఉద్యోగులు సీనియర్ సిటిజన్స్‌కు కమ్యూనిటీ భవనం కోసం స్థలం కేటాయించాలని వారు తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రావుల యాకయ్య, మండల అధ్యక్షుడు ఇటికాల వీరయ్య, ప్రధానకార్యదర్శి మల్లయ్య, మార్కండేయ, బుచ్చిరెడ్డి, కొమ్మాలు, రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ

నేడు బిట్స్‌లో ప్రాంగణ నియామకాలు

నర్సంపేట రూరల్, జనవరి03 : మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారు బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల(బిట్స్)లో గురువారం ప్రముఖ సంస్థ ఎఫ్‌ట్రోనిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నట్లు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీటెక్ చివరి సంవత్సరం ఈఈఈ, ఈసీఈ, అండ్ సీఎస్ఈ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ హరిహరన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ మోయిద్, ఏవో సలేంద్ర సురేశ్, మేనేజర్ పెండ్యాల యాదగిరి పాల్గొన్నారు.

పరకాలలో కేంద్ర బృందం పర్యటన

ఓడీఎఫ్, హరితహారం పనుల పరిశీలన



పరకాలలో ఓడీఎఫ్ పనులను పరిశీలిస్తున్న అధికారుల బృందం

పరకాల, నమస్తేతెలంగాణ : పరకాల నగర పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఓడీఎఫ్, హరితహరం కార్యక్రమాలను బుధవారం న్యూఢిల్లీకి చెందిన అధికారుల బృందం పరిశీలించింది. ఉదయాన్నే పరకాలకు చేరుకున్న అధికారులకు స్థానిక నగర పంచాయతీ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఓడీఎఫ్, హరిత హరం పనుల వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. స్థానిక మాదారం కాలనీలో ఓడీఎఫ్ కింద నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ఓడీఎఫ్ గురించి వారికున్న అవగాహనను తెలుసుకున్నారు. కాలనీ వాసుల నుంచి సానుకూల స్పందన రావడంలో అక్కడున్న అధికారులను కూడా నిర్మాణ పనుల ప్రగతి వివరాలు అడిగారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో పారిశుధ్యంతో పాటు హరితహారం మొక్కలను పరిశీలించారు. కోర్టు ప్రాంతంతో పాటు వెల్లంపల్లి రోడ్డులో కుడా కేంద్ర బృందం పర్యటించింది. అవదేశ్ పాండే ఆధ్వర్యంలోని ఈ బృందంలో ఎంకే జోషీ, సుభీర్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, కమిషనర్ జోనా, డీఎంసీ రేణుక, ఏడీఎం వహీదా, స్వచ్ఛభారత్ అధికారి గంజి వెంకట్‌రెడ్డి, ఏపిఎంలు రమ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు

నర్సంపేట, నమస్తేతెలంగాణ : ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ 400 దేశాల్లో సేవలు అందిస్తోందని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ పీ సంపత్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుధ్య కార్మికులు, అనాథలు, దివ్యాంగులు 200 మందికి బ్లాంకెట్లు పంపిణీ చేశారు. అలాగే, లయన్స్‌క్లబ్ కార్యాలయంలో కంప్యూటర్ శిక్షణను ఆయన పరిశీలించారు. ఏరియా దవాఖానలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కేఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన స్త్రీ స్వశక్తీకరణ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో నర్సంపేట లయన్స్‌క్లబ్ ముందంజలో ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ భరత్‌రెడ్డి, మెతె సమ్మిరెడ్డి, లక్ష్మీనర్సింహారావు, శ్రీధర్, జాన్‌బన్నీ, నాగేశ్వర్‌రావు, ప్రసాద్, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు రగ్గులు పంపిణీ చేస్తున్న సంపత్‌రెడ్డి

మిర్చి తోటలను పరిశీలించిన అధికారులు



మిర్చి తోటను పరిశీలిస్తున్న సుహాసిని, ఇతర అధికారులు

నర్సంపేట రూరల్, జనవరి03 : మండలంలోని ఇటుకాలపల్లి, నర్సింగాపురం గ్రామాల్లో రైతులు ఇటీవల సాగు చేసిన మిర్చి తోటలను బుధవారం హార్టికల్చర్ అధికారులు పరిశీలించారు. నర్సంపేట డివిజన్ హార్టికల్చర్ అధికారి లింగాల సుహాసిని ఆధ్వర్యంలో పలువురు అధికారులు ఆయా పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆయా గ్రామాల్లో సింగిల్ పట్టి రకం మిర్చిని రైతులు సాగు చేశారని, మొక్క బలానికి ఎరువుల్ని నీటి తడుల ద్వారా అందించాలన్నారు. ఇలా చేస్తే ఎకరానికి 25 నుంచి 30శాతం అధనంగా పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం మిర్చి పూత, కాత దశలో ఉందని, ఈ సమయంలో యూరియా వాడకాన్ని తగ్గించి, పొటాష్ వాడకాన్ని పెంచాలని సూచించారు. కాత దశ నుంచి కోత దశ వరకు 15 రోజులకోసారి నీటి తడులను అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈవో వేణు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాపులకనపర్తిలో 104 సేవలు పునఃప్రారంభం

సంగెం, జనవరి 03 : మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలోని ప్రాథమిక ఉప ఆరోగ్యకేంద్రంలో వరంగల్ రూరల్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అనురాధ 104 సేవలను బుధవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న 104 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈవో జునేది, సూపర్‌వైజర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ కుమార్, ఏఎన్ఎం పద్మావతి, సుధతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



రోగుల సమస్యలను తెలుసుకుంటున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అనురాధ

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

The new director of SFIO is ?

Current Affairs



For All Competitive exams

Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d



ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని జాతరకు ఆహ్వానిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

మహాజాతరకు ఉపరాష్ట్రపతికి ఆహ్వానం..

- మేడారం వస్తానని హామీ ఇచ్చారు
- జాతీయ పండుగగా గుర్తించాలని విన్నవించాం
- 18న జాతర పనులను పర్యవేక్షిస్తాం
- వీవీఐపీలకు రెండు హెలిప్యాడ్లు
- బెల్లం ప్రసాదం కొరత లేకుండా చూస్తాం
- దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

జయశంకర్‌జిల్లా ప్రతినిధి-నమస్తేతెలంగాణ: మేడారం మహాజాతరకు భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని ఆహ్వానించామని, ఇందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లోని గురజాడ సమావేశ మందిరంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మీట్ ది ప్రెస్ నిర్వహించారు. భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మేడారం మహాజాతర విశేషాలను వివరించామన్నారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను ఆయనకు వివరించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మేడారం జాతరకు దాదాపు 90లక్షల మంది హాజరయ్యారని, ఈ సంవత్సరం కోటి మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. జాతరను జాతీయ పండుగగా గుర్తించేలా కేంద్ర ప్రభుత్వానికి సూచించాలని ఉప రాష్ట్రపతిని కోరామన్నారు. తమ విజ్ఞప్తులపై ఆయనసానుకూలంగా స్పందించారన్నారు. సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకునేందుకు జాతరకు వస్తానని ఉపరాష్ట్రపతి హామీ ఇచ్చారన్నారు. మేడారం జాతర ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తమైందని, ఇప్పటికే మేడారం ఉత్సవాలు జరిగే ప్రాంతానికి నాలుగు లేన్ల రోడ్లు, మౌలిక వసతులు కల్పించినట్లు మంత్రి తెలిపారు.ఈసారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. వీవీఐపీలు రోడ్డు మార్గంలో రావడం వల్ల భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా వీవీఐపీల కోసం రెండు హెలిప్యాడ్లను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఫ్రీ వైఫై, మంచి నీరు, స్వచ్ఛతా అంశాలను ప్రధాన అంశాలుగా పరిగణిస్తున్నామన్నారు. సమ్మక్కసారలమ్మ తల్లులకు ప్రీతిపాత్రమైన బెల్లం ప్రసాదం కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. సౌకర్యాలు, మౌలిక వసతులు, బెల్లం కొరతపై జిల్లా కలెక్టర్‌తో సమావేశం నిర్వహిస్తామని మంత్రి వివరించారు. 18న డిప్యూటీ సీఎం కడియం , మంత్రి చందూలాల్‌తో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. మంత్రితోపాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి, ఎంపీలు జీ నగేశ్, సీతారాంనాయక్, పీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

- తాడ్వాయిలో ఆర్టీసీ టోల్‌గేటు..
- 10 గేట్ల నుంచి మూడు నిమిషాలకు 10 బస్సులు
- 51 పాయింట్ల నుంచి 4200 బస్సులు నడిపేందుకు సన్నాహాలు
- అదనంగా చిన్నబోయినపల్లి వద్ద మరో పార్కింగ్
- తొలిసారి 40 వజ్ర మినీ ఏసీ బస్సులు
- అప్ అండ్ డౌన్ రిజర్వేషన్‌కూ అవకాశం
- హైదరాబాద్ నుంచి 100బస్సు సర్వీసులు
- జాతర పరిసరాల్లో ప్రైవేటు ప్రయాణికులకు ఉచితసేవలు
- మేడారం జాతరకు ఆర్టీసీ మహా ప్రణాళిక



ప్రయాణం.. సాఫీగా..సులభంగా

(జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ బస్సుల్లో మేడారం సందర్శించే భక్తజనానికి శుభవార్త. అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న తర్వాత తిరుగు ప్రయాణం కోసం క్యూలైన్లలో టిక్కెట్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఆర్టీసీ ఈసారి సరికొత్త నిర్ణయం తీసుకుంది. టిక్కెట్ల కోసం మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద క్యూలైన్లలో నిలబడకుండా నేరుగా బస్సుల్లో ఎక్కి కూర్చునే అవకాశం కల్పించింది. తిరుగు ప్రయాణం కోసం ఇలా నేరుగా బస్సుల్లో కూర్చున్న భక్తులకు తాడ్వాయి మండల కేంద్రం వద్ద టిక్కెట్లు జారీ చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం తాడ్వాయి వద్ద 10 గేట్లతో కొత్తగా తాత్కాలిక టోల్‌గేట్ నిర్మించాలని నిర్ణయించింది. ఈ టోల్‌గేట్ వద్ద షిఫ్ట్‌ల పద్ధతిన ప్రతీ షిఫ్ట్‌లో 200 మంది కండక్టర్లు విధులు నిర్వహిస్తారు. టోల్‌గేటు వద్దకు చేరుకునే ఒక్కో బస్సులోకి ఇద్దరు కండక్టర్లు ఎక్కి రెండు నుంచి మూడు నిమిషాల్లోపు ప్రయాణికులందరికీ టిక్కెట్లు జారీ చేస్తారు. ఇలా ప్రతీ గేటు నుంచి మూడు నిమిషాలకు ఒకటి లెక్కన తాడ్వాయిలోని టోల్‌గేటు నుంచి 10గేట్ల ద్వారా మూడు నిమిషాలకు 10 బస్సులు బయటకు వెళ్లేలా ప్లాన్ చేశారు. గతంలో మేడారంలోని తమ కాంప్లెక్స్ వద్ద క్యూలైన్లలో భక్తుల రద్దీ ఎక్కువ కావడం వల్ల తోపులాట చోటుచేసుకున్న సమయంలో నేరుగా బస్సుల్లో కూర్చునే ప్రయాణికులకు తాడ్వాయి వద్ద టికెట్లు జారీ చేయడానికి ఆర్టీసీ అధికారులు ప్రయత్నించారు. టోల్‌గేటు వంటి ఏర్పాట్లు లేకపోవడం వల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం కలగాయి. ఈ నేపథ్యంలో మహాజాతర చరిత్రలో తొలిసారి తాడ్వాయి వద్ద 10 గేట్లతో తాత్కాలిక టోల్‌గేటు నిర్మించాలని ఆర్టీసీ యాజమాన్యం తాజాగా నిర్ణయించింది. అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న వెంటనే భక్తులు తిరుగు ప్రయాణం కోసం మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు వెళ్తుండడంతో టికెట్ కోసం క్యూలైన్లలో రద్దీ పెరిగి వల్ల తోపులాట వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. క్యూలైన్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి సవాల్‌గా మారుతోంది. చివరకు పోలీసుల భారీబందోబస్తు మధ్య ఆర్టీసీ అధికారులు భక్తులను మేడారంలోని కాంప్లెక్స్ వద్ద తమ బస్సులో ఎక్కించి పంపించాల్సి వస్తుంది. తర్వాత ట్రాఫిక్ సమస్య దృష్ట్యా రహదారి పొడవునా ఎక్కడ కూడా మార్గమధ్యలో బస్సు ఆపి భక్తులకు కండక్టర్లు టిక్కెట్లు జారీ చేయలేని పరిస్థితి. ఈ సమస్యలపై చర్చించిన ఆర్టీసీ అధికారులు మొదటిసారి తాడ్వాయి వద్ద టోల్‌గేటు నిర్మించాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మేడారంలో సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న భక్తులు మొక్కులు తీర్చుకున్న తర్వాత తిరుగు ప్రయాణం కోసం సమీపంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని టిక్కెట్ల కోసం క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేదు. తమను గమ్యస్థానం చేర్చే బస్సు కనబడగానే మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద క్యూలైన్‌లో నిలబడి టికెట్ తీసుకోకుండా నేరుగా ఎక్కవచ్చు. భక్తజనంతో వచ్చిన బస్సుల్లోకి వెంటనే టోల్‌గేటు వద్ద కండక్టర్లు ఎక్కి టిక్కెట్లు ఇష్యూ చేస్తారు. ఇలా ప్రతీ బస్సులో టోల్‌గేటు వద్ద మూడు నిమిషాల్లోపూ కండక్టర్లు టిక్కెట్లు ఇష్యూ చేసేలా ఆర్టీసీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆర్టీసీ నడిపే బస్సు సర్వీసులన్నీ కూడా తాడ్వాయిలోని టోల్‌గేటు నుంచే మేడారం వెళ్లివస్తాయి. ఈసారి ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామం వద్ద కూడా అదనంగా మరో పార్కింగ్ కోసం ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గతంలో మేడారం వద్ద 300 బస్సులు నిలిచేలా ఒక పార్కింగ్, తాడ్వాయి, సమీపంలోని కామారం వద్ద 500 బస్సులు నిలిపేలా పార్కింగ్‌లు ఏర్పాటు చేసేవారు. ఈ మూడు పార్కింగ్‌లకు తోడు అదనంగా ఈసారి తాడ్వాయి నుంచి 12కిలో మీటర్ల దూరాన ఉన్న చిన్నబోయినపల్లి వద్ద 500 బస్సులు నిలిచేలా పార్కింగ్‌ను సిద్ధం చేసే పనిలో ఆర్టీసీ అధికారులు ఉన్నారు. ప్రధానంగా మహాజాతరలో భాగంగా రెండో రోజు సమ్మక్క అమ్మవారు గద్దెకు చేరినప్పటి నుంచి 24గంటల వరకు తిరుగు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుండటం వల్ల అవసరమైనన్ని బస్సులు అందుబాటులో ఉండేలా అదనంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని తాజాగా ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు.



31 జనవరి-03 ఫిబ్రవరి
2018



చురుగ్గా ఏర్పాట్లు

- ఆర్ఎం సూర్యకిరణ్

సమ్మక్కసారలమ్మ మహాజాతర కోసం మేడారంలో చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. 53ఎకరాల విస్తీర్ణంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌ను సిద్ధం చేస్తున్నాం. చలువపందిళ్లు, క్యూలైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ట్రాఫిక్ మానిటరింగ్ కోసం మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద 36 సర్వే లైన్స్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. పోలీసు శాఖ అమర్చుతున్న సీసీ కెమెరాలను కూడా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఉపయోగించుకుంటాం. చార్జీలకు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. 2016 జాతర చార్జీలపై అదనంగా రూ.10 వరకు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకు గత జాతర సమయంలో వరంగల్ మహానగరం నుంచి మేడారం వరకు బస్సు చార్జి రూ.150 తీసుకున్నాం. ఈసారి దీనిపై మరో రూ.10 పెరగవచ్చు. ఈ నెల 27 నుంచి లేదా 29 నుంచి గానీ బస్సులు ప్రారంభిస్తాం. ఏర్పాట్లన్నీ ఈనెల 23 వరకు పూర్తిచేస్తాం. ముఖ్యంగా భూపాలపల్లి ఆర్టీసీ బస్సు డిపో పరిధిలో భూపాలపల్లి, కాటారం, మహదేవ్‌పూర్, కాళేశ్వరం, మహారాష్ట్రలోని సిరొంచ, అసరెల్లి నుంచి ఈసారి మేడారం మహాజాతరకు 170బస్సులు నడుపుతాం. సిరొంచ, భూపాలపల్లిలో ఆర్టీసీ జాతర క్యాంపులు పనిచేస్తాయి. ఇప్పటికే భూపాలపల్లి బస్సు డిపో నుంచి సెలవు రోజుల్లో ప్రతీ రోజు, ప్రతీ బుధవారం బస్సులను సిరొంచ నుంచి మేడారం నడుపుతున్నాం. గత జాతర మాదిరిగానే ప్రైవేటు వాహనాలు జంగాలపల్లి, గోవిందరావుపేట, పస్రా మీదుగా నార్లాపూర్ రూట్‌లో మేడారం జాతరకు చేరుకుని తిరిగి వెనక్కి రాకుండా నేరుగా నార్లాపూర్ నుంచి బయ్యక్కపేట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, రాంపూర్, భూపాలపల్లి మీదుగా వెళ్లిపోతాయి. జాతర ఆరంభం నుంచి ముగిసే వరకు ఈ వన్‌వే విధానం కొనసాగనుంది.

90 డిపోల నుంచి బస్సులు

మహాజాతరకు 4200 బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్లాన్ చేశారు. రాష్ట్రంలోని 11 రీజియన్‌ల పరిధిలో ఉన్న 90 డిపోలకు చెందిన ఈ బస్సులు మేడారం భక్తులకు సేవలందిస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. 2016లో జరిగిన మేడారం మహాజాతరకు ఆర్టీసీ 3500బస్సులు నడిపింది. 15లక్షల మందికి పైగా భక్తులను చేరవేసింది. ఈసారి 18 లక్షల మంది భక్తులను మేడారం జాతరకు చేర్చటానికి సన్నాహాలు చేస్తోంది. ఈసారి మేడారం జాతరకు నడిచే 4200బస్సులు వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల పరిధిలోని 51 పాయింట్ల నుంచి బయలుదేరుతాయని ఆర్ఎం చెప్పారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచే మేడారం 2700 బస్సులు తిరుగుతాయని, వీటిలో వరంగల్ మహానగరాల నుంచే 1200 బస్సులు మేడారం నడుస్తాయని తెలిపారు. ఈసారి మహాజాతరలో ఆర్టీసీ నుంచి 11వేల మంది సిబ్బంది భక్తులకు సేవలు అందిస్తారని సూర్యకిరణ్ ప్రకటించారు.

ఆర్టీసీ ఉచిత సేవలు

మహాజాతరలో ఈసారి భక్తులకు ఉచిత సేవలు అందించాలని ఆర్టీసీ నిర్ణయించింది. మేడారం జాతర పరిసరాల్లోని చింతల్ క్రాస్‌రోడ్డు నుంచి ఐదు కిలో మీటర్ల దూరాన ఉన్న కొంగరమడుగు చెరువు వద్దకు 30 ఆర్టీసీ బస్సులను ఉచితంగా నడపాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకోవడం ఈసారి జాతర స్పెషల్. ప్రైవేటు వాహనాల ద్వారా మేడారం చేరుకునే భక్తులు పస్రా మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్దకు వస్తారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి చింతల్‌క్రాస్ రోడ్డు నుంచి ఐదు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో పిల్లలు, లగేజీతో కాలినడకన మేడారం చేరుకోవడానికి భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో 2016 జాతర సమయంలో ఆర్టీసీ యాజమాన్యం ప్రైవేటు వాహనాల ద్వారా వచ్చే భక్తుల కోసం చింతల్ క్రాస్ రోడ్డు నుంచి కొంగరమడుగు చెరువు వరకు 20బస్సులు నడిపింది. ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.10చొప్పున చార్జి తీసుకుంది. ఈసారి ఎలాంటిచార్జి తీసుకోకుండా ఉచితంగా 30 బస్సులను కొంగరమడుగు చెరువు వరకు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2016జాతరలో చింతల్‌క్రాస్ రోడ్డు నుంచి కొంగరమడుగు చెరువు వరకు 20బస్సుల ద్వారా 80 వేల మంది ప్రయాణికులను చేరవేశారు. ఈసారి ఉచిత సర్వీసును 1.50లక్షల మంది భక్తులు పొందే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

అసౌకర్యం కలుగకుండా చర్యలు

తాడ్వాయి: మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు రవాణాలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపడుతున్నామని ఆర్టీసీ ఆర్ఎం సూర్యకిరణ్ తెలిపారు. మేడారంలో బుధవారం ఆర్టీసీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మొదటగా అమ్మవార్ల గద్దెల వద్దకు వెళ్లి జాతర నిర్వహణలో అలసత్వం ప్రదర్శించమని, జాతర విజయవంతానికి తమవంతు కృషి చేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని భక్తులు గమనించాలన్నారు.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్ఎం సూర్యకిరణ్

300 సీసీ కెమెరాలు

- భక్తుల భద్రతే లక్ష్యంగా ఏర్పాట్లు
- అత్యాధునిక సాంకేతికతతో రక్షణ చర్యలు
- జిల్లా ఎస్పీ భాస్కరన్



మంచెపై అధికారులతో మాట్లాడుతున్న భాస్కరన్

తాడ్వాయి, జనవరి03: మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు తరలివచ్చే భక్తుల భద్రతే లక్ష్యంగా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ భాస్కరన్ అన్నారు. మేడారం జాతర పరిసరాల్లో బుధవారం ఎస్పీ పర్యటించారు. మండలంలోని వెంగళాపురం నుంచి నార్లాపురం చెక్ పోస్టు వరకు, కన్నెపల్లి రోడ్డు వద్ద, జంపన్నవాగు సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలాలు సరిపోతాయా, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతాయా అని డీఎస్పీ రాఘవేంద్ర రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గద్దెల సమీపంలో ఏర్పాటు చేస్తున్న పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకునే క్యాంపు పనులను పరిశీలించారు. ఏ స్థాయి అధికారులకు ఎక్కడ, ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారని తెలుసుకున్నారు. అనంతరం గద్దెల ప్రాంగణంలోని మంచెపైకి ఎక్కి పరిసరాలు పరిశీలించారు. భక్తులు వచ్చిపోయే మార్గాలను, అమ్మవార్ల గద్దెలను దర్శనం చేసుకునే సమయంలో భక్తులు ఎదుర్కొనే ఇబ్బందులను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు గంటలు కొట్టేందుకు ఏర్పాటు చేసిన స్తంభాలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలిగించి భక్తులకు అడ్డురాకుండా చూడాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే పాయింట్లను అధికారులు ఇప్పటికే గుర్తించగా వాటిని పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. గత జాతరకు భిన్నంగా భక్తుల భద్రత కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 300 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రతీ అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తామన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జాతర పరిసరాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు, గొడవలు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. జాతర పరిసరాల్లో ఎప్పుడు ఏం జరిగినా క్షణాల్లో స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని అన్నా రు. ఆయన వెంట ములుగు డీఎస్పీ రాఘవేంద్రరెడ్డి, పస్రా సీఐ బాలాజీ, తాడ్వాయి ఎస్సై కర్ణాకర్‌రావు ఉన్నారు.

వనదేవతలకు మొక్కులు

భారీగా తరలివస్తున్న భక్తులు

తాడ్వాయి, జనవరి03: ఆదివాసీ గిరిజన దైవాలు మేడారం సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు బుధవారం భారీగా భక్తులు తలివచ్చారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి..గద్దెల వద్దకు చేరుకున్నారు. అమ్మవార్ల గద్దెలపై పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, నూతన వస్త్రాలను సమర్పించి అమ్మవార్ల ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



సమ్మక్క గద్దెను దర్శించుకుంటున్న భక్తులు



మేడారంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌టెల్ టవర్

మేడారంలో ఎయిర్ టెల్ 4జీ సేవలు

తాడ్వాయి, జనవరి03: మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు మరో రెండు రోజుల్లో ఎయిర్‌టెల్ 4జీ సేవలు అందనున్నాయి. ఎయిర్‌టెల్ సంస్థ మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లారీ ట్రాలీలో తాత్కాలిక టవర్‌ను ఏర్పాటు చేస్తోంది. రెండు రోజుల్లో టవర్ పనులను పూర్తి చేసి 4జీ సిగ్నల్‌ను భక్తులకు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటి వరకు మేడారం వచ్చిన భక్తులకు సెల్ కష్టాలు వచ్చేవి, ఎయిర్‌టెల్ టవర్ ఏర్పాటుతో భక్తులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

వజ్ర మినీ ఏసీ బస్సులు



మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర కోసం ఈసారి 40 వజ్ర మినీ ఏసీ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, వరంగల్ మహానగరం నుంచి ఈ వజ్ర మినీ ఏసీ బస్సులు మేడారం నడుస్తాయని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్(ఆర్ఎం) సూర్యకిరణ్ 'నమస్తే తెలంగాణ'కు చెప్పారు. వజ్ర మినీ ఏసీ బస్సులు మేడారం మహాజాతరకు నడవటం ఇదే మొదటిసారి కావడం విశేషం. వీటితో కేవలం మేడారం చేరుకోవటానికే కాకుండా తిరుగు ప్రయాణానికి కూడా అంటే అప్ అండ్ డౌన్ రిజర్వేషన్ వసతి కల్పించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆర్ఎం వెల్లడించారు. వజ్ర మినీ ఏసీ బస్సులు కావాలంటే సమ్మక్కసారలమ్మ భక్తులకు అద్దె పద్ధతిన కూడా కేటాయిస్తామని ఆయన ప్రకటించారు. వజ్ర మినీ ఏసీ బస్సులను అద్దెకు తీసుకోవడం వల్ల భక్తులు నేరుగా ప్రైవేటు రూట్‌లో కాకుండా తాడ్వాయి మీదుగా మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకునే అవకాశం ఉంటుందని సూర్యకిరణ్ తెలిపారు. హైదరాబాద్ మహానగరం నుంచి ఈసారి వంద బస్సులను మేడారం నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 2016లో జరిగిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరకు హైదరాబాద్ మహానగరం నుంచి ఆర్టీసీ 40బస్సులను మాత్రమే నడిపింది. భక్తులకు హైదరాబాద్ నుంచి మేడారం చేరుకోవడానికి రిజర్వేషన్ వసతి కూడా కల్పించింది. ఈసారి అదనంగా మరో 60 బస్సులను కూడా పెంచి మొత్తం 100 బస్సులు హైదరాబాద్ మహానగరం నుంచి మేడారం నడపాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. హైదరాబాద్ మహానగరంలోని ఎల్‌బీనగర్, కూకట్‌పల్లి, జగద్గిర్‌గుట్ట నుంచి ఎక్స్‌ప్రెస్, ఎంజీబీఎస్ నుంచి సూపర్ లగ్జరీలు మేడారం మహాజాతరకు బయలుదేరుతాయని ఆర్ఎం వెల్లడించారు. హైదరాబాద్ నుంచి మేడారం నడిచే బస్సులన్నీ ఉప్పల్ క్రాస్ రోడ్డు మీదుగా వస్తాయని, మేడారం భక్తులు ఉప్పల్ క్రాస్‌రోడ్డు వద్ద కూడా బస్సుల్లో ఎక్కి ప్రయాణం చేయవచ్చని సూర్యకిరణ్ చెప్పారు. హైదరాబాద్ నుంచి మేడారం నడిచే బస్సులకు కేవలం అప్ జర్నీ కోసం మాత్రమే రిజర్వేషన్ వసతి భక్తులకు కల్పించనున్నట్లు తెలిపారు.


ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని జాతరకు ఆహ్వానిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

మహాజాతరకు ఉపరాష్ట్రపతికి ఆహ్వానం..

- మేడారం వస్తానని హామీ ఇచ్చారు
- జాతీయ పండుగగా గుర్తించాలని విన్నవించాం
- 18న జాతర పనులను పర్యవేక్షిస్తాం
- వీవీఐపీలకు రెండు హెలిప్యాడ్లు
- బెల్లం ప్రసాదం కొరత లేకుండా చూస్తాం
- దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

జయశంకర్‌జిల్లా ప్రతినిధి-నమస్తేతెలంగాణ: మేడారం మహాజాతరకు భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని ఆహ్వానించామని, ఇందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లోని గురజాడ సమావేశ మందిరంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మీట్ ది ప్రెస్ నిర్వహించారు. భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మేడారం మహాజాతర విశేషాలను వివరించామన్నారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను ఆయనకు వివరించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మేడారం జాతరకు దాదాపు 90లక్షల మంది హాజరయ్యారని, ఈ సంవత్సరం కోటి మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. జాతరను జాతీయ పండుగగా గుర్తించేలా కేంద్ర ప్రభుత్వానికి సూచించాలని ఉప రాష్ట్రపతిని కోరామన్నారు. తమ విజ్ఞప్తులపై ఆయనసానుకూలంగా స్పందించారన్నారు. సమ్మక్కసారలమ్మ తల్లులను దర్శించుకునేందుకు జాతరకు వస్తానని ఉపరాష్ట్రపతి హామీ ఇచ్చారన్నారు. మేడారం జాతర ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తమైందని, ఇప్పటికే మేడారం ఉత్సవాలు జరిగే ప్రాంతానికి నాలుగు లేన్ల రోడ్లు, మౌలిక వసతులు కల్పించినట్లు మంత్రి తెలిపారు.ఈసారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. వీవీఐపీలు రోడ్డు మార్గంలో రావడం వల్ల భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా వీవీఐపీల కోసం రెండు హెలిప్యాడ్లను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఫ్రీ వైఫై, మంచి నీరు, స్వచ్ఛతా అంశాలను ప్రధాన అంశాలుగా పరిగణిస్తున్నామన్నారు. సమ్మక్కసారలమ్మ తల్లులకు ప్రీతి పాత్రమైన బెల్లం ప్రసాదం కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. సౌకర్యాలు, మౌలిక వసతులు, బెల్లం కొరతపై జిల్లా కలెక్టర్‌తో సమావేశం నిర్వహిస్తామని మంత్రి వివరించారు. 18న డిప్యూటీ సీఎం కడియం , మంత్రి చందూలాల్‌తో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. మంత్రితోపాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి, ఎంపీలు జీ నగేశ్, సీతారాంనాయక్, పీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

- తాడ్వాయిలో ఆర్టీసీ టోల్‌గేటు..
- 10 గేట్ల నుంచి మూడు నిమిషాలకు 10 బస్సులు
- 51 పాయింట్ల నుంచి 4200 బస్సులు నడిపేందుకు సన్నాహాలు
- అదనంగా చిన్నబోయినపల్లి వద్ద మరో పార్కింగ్
- తొలిసారి 40 వజ్ర మినీ ఏసీ బస్సులు
- అప్ అండ్ డౌన్ రిజర్వేషన్‌కూ అవకాశం
- హైదరాబాద్ నుంచి 100బస్సు సర్వీసులు
- జాతర పరిసరాల్లో ప్రైవేటు ప్రయాణికులకు ఉచితసేవలు
- మేడారం జాతరకు ఆర్టీసీ మహా ప్రణాళిక



ప్రయాణం.. సాఫీగా..సులభంగా

(జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ బస్సుల్లో మేడారం సందర్శించే భక్తజనానికి శుభవార్త. అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న తర్వాత తిరుగు ప్రయాణం కోసం క్యూలైన్లలో టిక్కెట్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఆర్టీసీ ఈసారి సరికొత్త నిర్ణయం తీసుకుంది. టిక్కెట్ల కోసం మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద క్యూలైన్లలో నిలబడకుండా నేరుగా బస్సుల్లో ఎక్కి కూర్చునే అవకాశం కల్పించింది. తిరుగు ప్రయాణం కోసం ఇలా నేరుగా బస్సుల్లో కూర్చున్న భక్తులకు తాడ్వాయి మండల కేంద్రం వద్ద టిక్కెట్లు జారీ చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం తాడ్వాయి వద్ద 10 గేట్లతో కొత్తగా తాత్కాలిక టోల్‌గేట్ నిర్మించాలని నిర్ణయించింది. ఈ టోల్‌గేట్ వద్ద షిఫ్టుల పద్ధతిన ప్రతీ షిఫ్ట్‌లో 200 మంది కండక్టర్లు విధులు నిర్వహిస్తారు. టోల్‌గేటు వద్దకు చేరుకునే ఒక్కో బస్సులోకి ఇద్దరు కండక్టర్లు ఎక్కి రెండు నుంచి మూడు నిమిషాల్లోపు ప్రయాణికులందరికీ టిక్కెట్లు జారీ చేస్తారు. ఇలా ప్రతీ గేటు నుంచి మూడు నిమిషాలకు ఒకటి లెక్కన తాడ్వాయిలోని టోల్‌గేటు నుంచి 10గేట్ల ద్వారా మూడు నిమిషాలకు 10 బస్సులు బయటకు వెళ్లేలా ప్లాన్ చేశారు. గతంలో మేడారంలోని తమ కాంప్లెక్స్ వద్ద క్యూలైన్లలో భక్తుల రద్దీ ఎక్కువ కావడం వల్ల తోపులాట చోటుచేసుకున్న సమయంలో నేరుగా బస్సుల్లో కూర్చునే ప్రయాణికులకు తాడ్వాయి వద్ద టికెట్లు జారీ చేయడానికి ఆర్టీసీ అధికారులు ప్రయత్నించారు. టోల్‌గేటు వంటి ఏర్పాట్లు లేకపోవడం వల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం కలగాయి. ఈ నేపథ్యంలో మహాజాతర చరిత్రలో తొలిసారి తాడ్వాయి వద్ద 10 గేట్లతో తాత్కాలిక టోల్‌గేటు నిర్మించాలని ఆర్టీసీ యాజమాన్యం తాజాగా నిర్ణయించింది. అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న వెంటనే భక్తులు తిరుగు ప్రయాణం కోసం మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు వెళ్తుండడంతో టికెట్ కోసం క్యూలైన్లలో రద్దీ పెరిగి వల్ల తోపులాట వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. క్యూలైన్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి సవాల్‌గా మారుతోంది. చివరకు పోలీసుల భారీబందోబస్తు మధ్య ఆర్టీసీ అధికారులు భక్తులను మేడారంలోని కాంప్లెక్స్ వద్ద తమ బస్సులో ఎక్కించి పంపించాల్సి వస్తుంది. తర్వాత ట్రాఫిక్ సమస్య దృష్ట్యా రహదారి పొడవునా ఎక్కడ కూడా మార్గమధ్యలో బస్సు ఆపి భక్తులకు కండక్టర్లు టిక్కెట్లు జారీ చేయలేని పరిస్థితి. ఈ సమస్యలపై చర్చించిన ఆర్టీసీ అధికారులు మొదటిసారి తాడ్వాయి వద్ద టోల్‌గేటు నిర్మించాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మేడారంలో సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న భక్తులు మొక్కులు తీర్చుకున్న తర్వాత తిరుగు ప్రయాణం కోసం సమీపంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని టిక్కెట్ల కోసం క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేదు. తమను గమ్యస్థానం చేర్చే బస్సు కనబడగానే మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద క్యూలైన్‌లో నిలబడి టికెట్ తీసుకోకుండా నేరుగా ఎక్కవచ్చు. భక్తజనంతో వచ్చిన బస్సుల్లోకి వెంటనే టోల్‌గేటు వద్ద కండక్టర్లు ఎక్కి టిక్కెట్లు ఇష్యూ చేస్తారు. ఇలా ప్రతీ బస్సులో టోల్‌గేటు వద్ద మూడు నిమిషాల్లోపూ కండక్టర్లు టిక్కెట్లు ఇష్యూ చేసేలా ఆర్టీసీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆర్టీసీ నడిపే బస్సు సర్వీసులన్నీ కూడా తాడ్వాయిలోని టోల్‌గేటు నుంచే మేడారం వెళ్లివస్తాయి. ఈసారి ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామం వద్ద కూడా అదనంగా మరో పార్కింగ్ కోసం ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గతంలో మేడారం వద్ద 300 బస్సులు నిలిచేలా ఒక పార్కింగ్, తాడ్వాయి, సమీపంలోని కామారం వద్ద 500 బస్సులు నిలిపేలా పార్కింగ్‌లు ఏర్పాటు చేసేవారు. ఈ మూడు పార్కింగ్‌లకు తోడు అదనంగా ఈసారి తాడ్వాయి నుంచి 12కిలో మీటర్ల దూరాన ఉన్న చిన్నబోయినపల్లి వద్ద 500 బస్సులు నిలిచేలా పార్కింగ్‌ను సిద్ధం చేసే పనిలో ఆర్టీసీ అధికారులు ఉన్నారు. ప్రధానంగా మహాజాతరలో భాగంగా రెండో రోజు సమ్మక్క అమ్మవారు గద్దెకు చేరినప్పటి నుంచి 24గంటల వరకు తిరుగు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుండటం వల్ల అవసరమైనన్ని బస్సులు అందుబాటులో ఉండేలా అదనంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని తాజాగా ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు.



31 జనవరి-03 ఫిబ్రవరి
2018

చురుగ్గా ఏర్పాట్లు

- ఆర్‌ఎం సూర్యకిరణ్



సమ్మక్కసారలమ్మ మహాజాతర కోసం మేడారంలో చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. 53ఎకరాల విస్తీర్ణంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌ను సిద్ధం చేస్తున్నాం. చలువపందిళ్లు, క్యూలైన్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ట్రాఫిక్ మానిటరింగ్ కోసం మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద 36 సర్వే లైన్స్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. పోలీసు శాఖ అమర్చుతున్న సీసీ కెమెరాలను కూడా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఉపయోగించుకుంటాం. చార్జీలకు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. 2016 జాతర చార్జీలపై అదనంగా రూ.10 వరకు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకు గత జాతర సమయంలో వరంగల్ మహానగరం నుంచి మేడారం వరకు బస్సు చార్జి రూ.150 తీసుకున్నాం. ఈసారి దీనిపై మరో రూ.10 పెరగవచ్చు. ఈ నెల 27 నుంచి లేదా 29 నుంచి గానీ బస్సులు ప్రారంభిస్తాం. ఏర్పాట్లన్నీ ఈనెల 23 వరకు పూర్తిచేస్తాం. ముఖ్యంగా భూపాలపల్లి ఆర్టీసీ బస్సు డిపో పరిధిలో భూపాలపల్లి, కాటారం, మహదేవ్‌పూర్, కాళేశ్వరం, మహారాష్ట్రలోని సిరొంచ, అసరెల్లి నుంచి ఈసారి మేడారం మహాజాతరకు 170బస్సులు నడుపుతాం. సిరొంచ, భూపాలపల్లిలో ఆర్టీసీ జాతర క్యాంపులు పనిచేస్తాయి. ఇప్పటికే భూపాలపల్లి బస్సు డిపో నుంచి సెలవు రోజుల్లో ప్రతీ రోజు, ప్రతీ బుధవారం బస్సులను సిరొంచ నుంచి మేడారం నడుపుతున్నాం. గత జాతర మాదిరిగానే ప్రైవేటు వాహనాలు జంగాలపల్లి, గోవిందరావుపేట, పస్రా మీదుగా నార్లాపూర్ రూట్‌లో మేడారం జాతరకు చేరుకుని తిరిగి వెనక్కి రాకుండా నేరుగా నార్లాపూర్ నుంచి బయ్యక్కపేట, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, రాంపూర్, భూపాలపల్లి మీదుగా వెళ్లిపోతాయి. జాతర ఆరంభం నుంచి ముగిసే వరకు ఈ వన్‌వే విధానం కొనసాగనుంది.

90 డిపోల నుంచి బస్సులు

మహాజాతరకు 4200 బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్లాన్ చేశారు. రాష్ట్రంలోని 11 రీజియన్‌ల పరిధిలో ఉన్న 90 డిపోలకు చెందిన ఈ బస్సులు మేడారం భక్తులకు సేవలందిస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. 2016లో జరిగిన మేడారం మహాజాతరకు ఆర్టీసీ 3500బస్సులు నడిపింది. 15లక్షల మందికి పైగా భక్తులను చేరవేసింది. ఈసారి 18 లక్షల మంది భక్తులను మేడారం జాతరకు చేర్చటానికి సన్నాహాలు చేస్తోంది. ఈసారి మేడారం జాతరకు నడిచే 4200బస్సులు వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల పరిధిలోని 51 పాయింట్ల నుంచి బయలుదేరుతాయని ఆర్‌ఎం చెప్పారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచే మేడారం 2700 బస్సులు తిరుగుతాయని, వీటిలో వరంగల్ మహానగరాల నుంచే 1200 బస్సులు మేడారం నడుస్తాయని తెలిపారు. ఈసారి మహాజాతరలో ఆర్టీసీ నుంచి 11వేల మంది సిబ్బంది భక్తులకు సేవలు అందిస్తారని సూర్యకిరణ్ ప్రకటించారు.

ఆర్టీసీ ఉచిత సేవలు

మహాజాతరలో ఈసారి భక్తులకు ఉచిత సేవలు అందించాలని ఆర్టీసీ నిర్ణయించింది. మేడారం జాతర పరిసరాల్లోని చింతల్ క్రాస్‌రోడ్డు నుంచి ఐదు కిలో మీటర్ల దూరాన ఉన్న కొంగరమడుగు చెరువు వద్దకు 30 ఆర్టీసీ బస్సులను ఉచితంగా నడపాలని ఆర్టీసీ నిర్ణయం తీసుకోవడం ఈసారి జాతర స్పెషల్. ప్రైవేటు వాహనాల ద్వారా మేడారం చేరుకునే భక్తులు పస్రా మీదుగా చింతల్ క్రాస్ రోడ్డు వద్దకు వస్తారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి చింతల్‌క్రాస్ రోడ్డు నుంచి ఐదు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో పిల్లలు, లగేజీతో కాలినడకన మేడారం చేరుకోవడానికి భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో 2016 జాతర సమయంలో ఆర్టీసీ యాజమాన్యం ప్రైవేటు వాహనాల ద్వారా వచ్చే భక్తుల కోసం చింతల్ క్రాస్ రోడ్డు నుంచి కొంగరమడుగు చెరువు వరకు 20బస్సులు నడిపింది. ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.10చొప్పున చార్జి తీసుకుంది. ఈసారి ఎలాంటిచార్జి తీసుకోకుండా ఉచితంగా 30 బస్సులను కొంగరమడుగు చెరువు వరకు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2016జాతరలో చింతల్‌క్రాస్ రోడ్డు నుంచి కొంగరమడుగు చెరువు వరకు 20బస్సుల ద్వారా 80 వేల మంది ప్రయాణికులను చేరవేశారు. ఈసారి ఉచిత సర్వీసును 1.50లక్షల మంది భక్తులు పొందే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

అసౌకర్యం కలుగకుండా చర్యలు

తాడ్వాయి: మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు రవాణాలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపడుతున్నామని ఆర్టీసీ ఆర్‌ఎం సూర్యకిరణ్ తెలిపారు. మేడారంలో బుధవారం ఆర్టీసీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మొదటగా అమ్మవార్ల గద్దెల వద్దకు వెళ్లి జాతర నిర్వహణలో అలసత్వం ప్రదర్శించమని, జాతర విజయవంతానికి తమవంతు కృషి చేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని భక్తులు గమనించాలన్నారు.


సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్‌ఎం సూర్యకిరణ్

300 సీసీ కెమెరాలు

- భక్తుల భద్రతే లక్ష్యంగా ఏర్పాట్లు
- అత్యాధునిక సాంకేతికతతో రక్షణ చర్యలు
- జిల్లా ఎస్పీ భాస్కరన్


మంచెపై అధికారులతో మాట్లాడుతున్న భాస్కరన్

తాడ్వాయి, జనవరి03: మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు తరలివచ్చే భక్తుల భద్రతే లక్ష్యంగా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ భాస్కరన్ అన్నారు. మేడారం జాతర పరిసరాల్లో బుధవారం ఎస్పీ పర్యటించారు. మండలంలోని వెంగళాపురం నుంచి నార్లాపురం చెక్‌పోస్టు వరకు, కన్నెపల్లి రోడ్డు వద్ద, జంపన్నవాగు సమీపంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలాలు సరిపోతాయా, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతాయా అని డీఎస్పీ రాఘవేంద్రరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గద్దెల సమీపంలో ఏర్పాటు చేస్తున్న పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకునే క్యాంపు పనులను పరిశీలించారు. ఏ స్థాయి అధికారులకు ఎక్కడ, ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారని తెలుసుకున్నారు. అనంతరం గద్దెల ప్రాంగణంలోని మంచెపైకి ఎక్కి పరిసరాలు పరిశీలించారు. భక్తులు వచ్చిపోయే మార్గాలను, అమ్మవార్ల గద్దెలను దర్శనం చేసుకునే సమయంలో భక్తులు ఎదుర్కొనే ఇబ్బందులను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు గంటలు కొట్టేందుకు ఏర్పాటు చేసిన స్తంభాలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలిగించి భక్తులకు అడ్డురాకుండా చూడాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే పాయింట్లను అధికారులు ఇప్పటికే గుర్తించగా వాటిని పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. గత జాతరకు భిన్నంగా భక్తుల భద్రత కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 300 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రతీ అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తామన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జాతర పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, గొడవలు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. జాతర పరిసరాల్లో ఎప్పుడు ఏం జరిగినా క్షణాల్లో స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని అన్నా రు. ఆయన వెంట ములుగు డీఎస్పీ రాఘవేంద్రరెడ్డి, పస్రా సీఐ బాలాజీ, తాడ్వాయి ఎస్సై కర్ణాకర్‌రావు ఉన్నారు.

వనదేవతలకు మొక్కులు

భారీగా తరలివస్తున్న భక్తులు

తాడ్వాయి, జనవరి03: ఆదివాసీ గిరిజన దైవాలు మేడారం సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు బుధవారం భారీగా భక్తులు తలివచ్చారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి..గద్దెల వద్దకు చేరుకున్నారు. అమ్మవార్ల గద్దెలపై పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, నూతన వస్త్రాలను సమర్పించి అమ్మవార్ల ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.


సమ్మక్క గద్దెను దర్శించుకుంటున్న భక్తులు


మేడారంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌టెల్ టవర్

మేడారంలో ఎయిర్ టెల్ 4జీ సేవలు

తాడ్వాయి, జనవరి03: మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు మరో రెండు రోజుల్లో ఎయిర్‌టెల్ 4జీ సేవలు అందనున్నాయి. ఎయిర్‌టెల్ సంస్థ మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో లారీ ట్రాలీలో తాత్కాలిక టవర్‌ను ఏర్పాటు చేస్తోంది. రెండు రోజుల్లో టవర్ పనులను పూర్తి చేసి 4జీ సిగ్నల్‌ను భక్తులకు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటి వరకు మేడారం వచ్చిన భక్తులకు సెల్ కష్టాలు వచ్చేవి, ఎయిర్‌టెల్ టవర్ ఏర్పాటుతో భక్తులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

వజ్ర మినీ ఏసీ బస్సులు



మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర కోసం ఈసారి 40 వజ్ర మినీ ఏసీ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, వరంగల్ మహానగరం నుంచి ఈ వజ్ర మినీ ఏసీ బస్సులు మేడారం నడుస్తాయని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్(ఆర్‌ఎం) సూర్యకిరణ్ 'నమస్తే తెలంగాణ'కు చెప్పారు. వజ్ర మినీ ఏసీ బస్సులు మేడారం మహాజాతరకు నడవటం ఇదే మొదటిసారి కావడం విశేషం. వీటితో కేవలం మేడారం చేరుకోవటానికే కాకుండా తిరుగు ప్రయాణానికి కూడా అంటే అప్ అండ్ డౌన్ రిజర్వేషన్ వసతి కల్పించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆర్‌ఎం వెల్లడించారు. వజ్ర మినీ ఏసీ బస్సులు కావాలంటే సమ్మక్కసారలమ్మ భక్తులకు అద్దె పద్ధతిన కూడా కేటాయిస్తామని ఆయన ప్రకటించారు. వజ్ర మినీ ఏసీ బస్సులను అద్దెకు తీసుకోవడం వల్ల భక్తులు నేరుగా ప్రైవేటు రూట్‌లో కాకుండా తాడ్వాయి మీదుగా మేడారంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకునే అవకాశం ఉంటుందని సూర్యకిరణ్ తెలిపారు. హైదరాబాద్ మహానగరం నుంచి ఈసారి వంద బస్సులను మేడారం నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 2016లో జరిగిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరకు హైదరాబాద్ మహానగరం నుంచి ఆర్టీసీ 40బస్సులను మాత్రమే నడిపింది. భక్తులకు హైదరాబాద్ నుంచి మేడారం చేరుకోవడానికి రిజర్వేషన్ వసతి కూడా కల్పించింది. ఈసారి అదనంగా మరో 60 బస్సులను కూడా పెంచి మొత్తం 100 బస్సులు హైదరాబాద్ మహానగరం నుంచి మేడారం నడపాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. హైదరాబాద్ మహానగరంలోని ఎల్‌బీనగర్, కూకట్‌పల్లి, జగద్గిర్‌గుట్ట నుంచి ఎక్స్‌ప్రెస్, ఎంజీబీఎస్ నుంచి సూపర్ లగ్జరీలు మేడారం మహాజాతరకు బయలుదేరుతాయని ఆర్‌ఎం వెల్లడించారు. హైదరాబాద్ నుంచి మేడారం నడిచే బస్సులన్నీ ఉప్పల్ క్రాస్ రోడ్డు మీదుగా వస్తాయని, మేడారం భక్తులు ఉప్పల్ క్రాస్‌రోడ్డు వద్ద కూడా బస్సుల్లో ఎక్కి ప్రయాణం చేయవచ్చని సూర్యకిరణ్ చెప్పారు. హైదరాబాద్ నుంచి మేడారం నడిచే బస్సులకు కేవలం అప్ జర్నీ కోసం మాత్రమే రిజర్వేషన్ వసతి భక్తులకు కల్పించనున్నట్లు తెలిపారు.

Who is sitting opposite to F ?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:
'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:
4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:
Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order. A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:
A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191 (c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by (e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:
Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:
P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:
Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.
You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these


Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

'చీప్' లిక్కర్..!



- మద్యం విక్రయాల్లో కొత్త ఒరవడి
- గుడుంబా నియంత్రణతో పెరిగిన చీప్ లిక్కర్ అమ్మకాలు
- జిల్లాలో 50శాతం మేర పెరిగిన లిక్కర్ వినియోగం
- మీడియం, ప్రీమియం బ్రాండ్లలోనూ కనిపించిన వృద్ధి
- ఆబ్కారీ శాఖ గణాంకాల్లో ఆసక్తికర అంశాలు

వరంగల్ రూరల్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పలు ప్రాంతాల్లో ఏరులై పారుతున్న గుడుంబాను రాష్ట్ర ప్రభుత్వం కూకటి వేళ్లతో పెకిలిస్తోంది. గత రెండేళ్లుగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ గుడుంబా తయారీ, అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతున్నది. దీంతో రూరల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట డివిజన్లతో పాటు పరకాల ప్రాంతాల్లో గుడుంబా తగ్గుముఖం పట్టింది. మహమ్మారికి అలవాటు పడిన వ్యక్తులు గుడుంబా తాగేందుకు నేటికీ ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గుట్టుగా తయారవుతున్న గుడుంబా జాడను వెతికి చతికిలపడుతున్నారు. నిఘా పెరగడంతో ఎక్సైజ్, పోలీసుల కంటపడి కటకటాలపాలవుతున్నారు. ఈ మధ్య నియంత్రణ చర్యలు ఎక్కువవ్వడంతో చేసేది లేక చీప్ లిక్కర్ వైపునకు మళ్లుతున్నారు. దీంతో గడిచిన ఏడాది కాలం లో వీటి అమ్మకాల్లో విపరీతమైన పెరుగుదల నమోదవుతుండటం అధికారులనే విస్మయానికి గురిచేస్తున్నది.

'చీప్' లిక్కర్..!

మద్యం దుకాణాల్లో తక్కువ ధరకే లభించే చీప్ లిక్కర్ తాగ డం వల్ల దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తింటుంది. కానీ, వ్యసనపరులు తమ కోరికను చంపుకోలేక సాధారణ ధరకు లభించే చీప్ లిక్కర్ వైపు దృష్టి సారిస్తున్నారు. గుడుంబాకు ప్రత్యామ్నాయంగా చీప్ లిక్కర్ అందుబాటులోకి రావడంతో ఇప్పుడిది హాట్ కేకుల్లా అమ్ముడవుతోంది. కొన్ని మద్యం తయారీ సంస్థలు ఈ మధ్య కాలంలో రూ. 30కే 90మిల్లీ లీటర్ల బాటిళ్లను అందుబాటులోకి తెచ్చాయి. ఫలితంగా మద్యం ప్రియులు చీప్ లిక్కర్ బాటిల్‌ను ఒక్క పట్టులోనే గుటుక్కు మనిపిస్తుండటం ఇప్పుడు సాధారణమైంది. ఇప్పుడు మద్యం వ్యాపారులు సైతం వీటి అమ్మకాలపై కన్నేశారు. ఇండెంట్‌ను పెంచుకునేందుకు తహతహలాడుతున్నారు. డిమాండ్ ఎక్కువవుతుండటంతో సరఫరాలో అంతరాయం లేకుండా జాగ్రత్తలు పడుతున్నారు. జిల్లా లో ఎక్కువగా గుడుంబా స్థావరాలకు పేరొందిన నర్సంపేటలోని ఆయా మండలాల్లో ఆర్డినరీ మద్యం అమ్మకాల జోరు విపరీతంగా పెరుగుతూ వస్తోంది. 2016డిసెంబర్‌లో చీప్‌లిక్కర్ అమ్మకాలు కేవలం 503 బాక్సులు మాత్రమే ఉండగా.., 2017 డిసెంబర్ నెలలో 1,476బాక్సులు హాట్ కేకుల్లా విక్రయించారు. ఇందులో పెరుగుదల నర్సంపేటలో 193శాతంగా ఉంది. చీప్‌లిక్కర్ సరసమైన ధరకే లభిస్తుండడంతో మద్యం ప్రియులు వీటిపై ఆసక్తి చూపుతున్నారు. పరకాల, వర్ధన్నపేట ప్రాంతాల్లోనూ చీప్‌లిక్కర్ అమ్మకాలు పెరిగినట్లు అధికారులు గుర్తించారు.

ప్రీమియం బ్రాండ్లలోనూ వృద్ధి

ఆర్డినరీ, మీడియం, ప్రీ మియం రకాల మద్యం అమ్మకాల్లో ప్రీమియం బాటిళ్లను పుచ్చుకుంటున్న వారూ పెరుగుతున్నారు. పెళ్లిళ్లు, పేరంటాళ్లు, శుభ కార్యాల్లో విందులకు ప్రీమియం బాటిళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారు. వీకెండ్ రోజుల్లో సరదాగా పార్టీలు చేసుకునే వారు సైతం ప్రీమియం బాటిళ్లనే ఎంచుకుంటున్నారు. మీడియం బాటిళ్లస్థాయి నుంచి ప్రీమియం బాటిళ్లకు మళ్లుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండడంతో వీటి అమ్మకాల వృద్ధి ఊపందుకుంటోంది. ఒకప్పుడు ప్రీమియం అమ్మకాలవృద్ధి ఎక్కువగా కనిపించగా..,ఇప్పుడు వీటిస్థాయిని దాటి ఛీప్ లిక్కర్ దూసుకుపోతుండటం విశేషం. బార్ అండ్ రెస్టారెంట్‌లలో జరుపుతున్న మద్యం అమ్మకాల్లో ప్రీమియం బాటిళ్లకే ఎక్కువ గిరాకీ ఉంటుండగా, మద్యం వ్యాపారులకు సైతం వీటిలోనే మోస్తారు లాభం దక్కుతోంది. ఆర్డినరీ మద్యం కనిష్ఠ ధర రూ.30 నుంచి లభిస్తుండగా.., ప్రీమియం ధర ఏకంగా రూ.వేలల్లోనే ప్రారంభమవుతుండటం గమనార్హం.

46శాతం మేర పెరిగిన అమ్మకాలు

మద్యంవిక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 2016 సంవత్సరం ఏప్రిల్1 నుంచి డిసెంబర్ 31 వరకు రూ.199.85 కోట్ల మేర మద్యం అమ్మకాలు రూరల్ జిల్లాలో జరిగాయి. 2017లో ఏప్రిల్1 నుంచి డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ. 292.75 కోట్ల మేర మద్యం అమ్ముడవ్వడం విశేషం. గడిచిన ఏడాదిలో మద్యం అమ్మకాల్లో వృద్ధి రేటు సరాసరి 46శాతం నమోదైంది. ఇందులో చీప్ లిక్కర్ 2016 ఏప్రిల్–డిసెంబర్ మధ్యకాలంలో 24,672బాక్సులు, ప్రీమియం మద్యం 1,64,982 డబ్బాలు విక్రయించారు. 2017లో ఏప్రిల్–మధ్య కాలంలో చీప్ లిక్కర్ 35,623 బాక్సులు, ప్రీమియం మద్యం 2,18,920 బాక్సులు అమ్ముడైనట్లు ఎక్సైజ్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో చీప్ లిక్కర్ అమ్మకాల్లో ఏడాదిలో పెరిగిన వృద్ధి రేటు 44శాతం, ప్రీమియం మద్యంలో పెరుగుదల 33శాతంగా ఉండటం విశేషం.

గుడుంబాను అదుపు చేస్తున్నాం..

శ్రీనివాస్ రావు, జిల్లా మద్యం నియంత్రణ అధికారి



గుడుంబా తయారీ, అమ్మకాలను నియంత్రణలోకి తీసుకొచ్చాం. గుడుంబాకు బానిసలైన వారికి అవగాహన కల్పిస్తున్నాం. స్వయం ఉపాధి ద్వారా మార్పు తీసుకొస్తున్నాం. ఈ మధ్య గుడుంబా నియంత్రణ చేయడంతో వ్యసనంగా అలవాటు పడిన వారంతా చీప్ లిక్కర్ వైపు మళ్లారు. దీంతో వీటి అమ్మకాల్లో వృద్ధి కనిపిస్తోంది.



బుధరావుపేటలో ర్యాలీ

మంగళ వారిపేట రైతుల సమస్యలు పరిష్కరిస్తా..

పెద్ది సుదర్శన్‌రెడ్డి

మంగళవారిపేట గ్రామానికి తాగు, సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని పెద్ది సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడి భూములన్నీ వక్ఫ్ భూములుగా రికార్డులో ఉన్నందున, పట్టాలు లేక రుణాలు రావడం లేదన్నారు. మంగళవారిపేట రైతుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. 11 సంవత్సరాల పాటు కాస్తులో ఉన్న రైతులకు పట్టాలిప్పిస్తానని చెప్పారు. అదేవిధంగా రైతులకు సీఎం కేసీఆర్ ఉచితంగా అందజేస్తున్న ఎకరానికి రూ.4వేల పథకాన్ని మంగళవారిపేట రైతుల కు వర్తింజేస్తా నని హామీ ఇచ్చారు. పాకాలకు గోదావరి జలాలు వచ్చిన అనంతరం, ఆ నీటిని మంగళవారిపేట భూములకు అందిస్తామని, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మూడేళ్ల సమ యం పడుతుందని తెలిపారు. వచ్చే మే 31 నాటికి మంగళ వారి పేట గ్రామ పంచాయతీ పరిధిలోని తండాల్లో ప్రతీ ఇంటికి రక్షిత తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతి యాత్రలో ఇచ్చిన ప్రతీ హామీని నాలుగు నెలల్లో అమలు చేస్తామని తెలిపా రు. మంగళవారిపేట గ్రామాభివృద్ధికి రూ.50లక్షలు, బుధరావుపేటకు రూ.60లక్షలు, మనుబోతులగడ్డ గ్రామాభివృద్ధికి రూ. 25 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు పెద్ది ప్రకటించాడు.

ఊళ్లన్నీ జనసంద్రం



మంగళ వారిపేటలో

మేడారానికి ముందే గ్రామాల్లో 'పల్లెప్రగతి' జాతర

- మంగళ వారిపేట,బుధరావుపేట,మనుబోతులగడ్డలో సాగిన యాత్ర
- మంగళ వారిపేటకు తాగు, సాగునీటి సమస్య తీరుస్తా
- భూములకు పట్టాలిప్పిస్తా.., రూ. 4వేల పథకం వర్తింపజేస్తాం..
- సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం : 'ఉద్యమకారుడికి ఓటమి ఉండదు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి స్పందించే గుణముంటే సరిపోతుంది. ప్రజలు అవకాశమివ్వకపోయినా, సంవత్సరంన్నర వరకు ఎన్నికలు లేకపోయినా.., నేనే మీవద్దకు వస్తున్నా.., అధికార పార్టీ నాయకుడిగా నా బాధ్యతను గుర్తెరిగి ప్రభుత్వ పథకాల అమలు తీరు ఎలా ఉంది.., ప్రజలకు ఏం కావాల్లో క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించడానికే పల్లె ప్రగతియాత్ర పేరుతో వస్తున్నా' అని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. పల్లెప్రగతి యాత్రతో ఊళ్లన్నీ జనసంద్రమవుతున్నాయి. ప్రజలు పనులు మానేసి పెద్దన్న రాకకోసం మంగళ హారతులు, బతుకమ్మలు, డప్పుచప్పుళ్లలతో గ్రామ పొలిమేరల్లో ఎదురుచూస్తున్నారు. ఊరుఊరంతా పండుగ చేసుకుంటున్నారు.

తండాల్ని చుట్టొచ్చిన 'పెద్ది'

పల్లెప్రగతి యాత్రలో భాగంగా మంగళవారమే సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి మండలానికి చేరుకున్నాడు. రాత్రి నాజీతండాలో పల్లెనిద్ర చేసిన ఆయన బుధవారం ఉదయం ఆరు గంటలకే పల్లెప్రగతి యాత్రను ప్రారంభించారు. చలిని సైతం లెక్కచేయకుండా తండాల్లోని గల్లీలన్నీ తిరుగుతూ ప్రతీ ఒక్కరిని పలకరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేపచెట్టుతండా, రేవతండా, భద్రుతండా, మర్మాగి బోడుతండా మీదుగా కొడ్తి మాట్‌తండాకు చేరుకున్నారు. అక్కడ గిరిజన మహిళలు సంప్రదాయ పద్ధతిలో పెద్ది స్వాగతం పలికారు. ఎనిమిది గంటల్లో ఆరు తండాలను చుట్టొచ్చిన పెద్ది, అక్కడి నుంచి మంగళవారిపేట, బుధరావుపేట, మనుబోతులగడ్డ చేరు కున్నారు. ప్రజలతో మాట్లాడిన అనంతరం అక్కడే యాత్రను ముగించారు. బుధరావుపేటలో యాత్రకు అనూహ్య స్పందన లభించింది. గొల్ల కురుమ కులస్తులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి పెద్దికి స్వాగతం పలికారు.

టీఆర్‌ఎస్‌లో నయాజోష్

పల్లెప్రగతి యాత్రతో టీఆర్‌ఎస్ కార్యకర్తల్లో కొత్త సంవత్సరంలో సరికొత్త జోష్ కనిపిస్తున్నది. ప్రజలతో పెద్ది మమేకమవుతున్న తీరు టీఆర్‌ఎస్ కార్యకర్తల్లో ఉత్సా హాన్ని నింపుతున్నది. కార్యకర్తల పనితీరుతో మండలంలో కొన్ని గ్రామాలకు గ్రామాలే పార్టీ మారి టీఆర్‌ఎస్ నీడకు వస్తున్నాయి. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేములపల్లి ప్రకాశ్‌రావు, జిల్లా నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ కుంచారపు వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు జాటోత్ మంజుల, , ఎస్‌కే సుభాన్‌భీ మౌలానా, వల్లెపు శ్రీనివాస్, పిల్లల నాగరాజు, గోనె యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కోలాటాలు ఆడుతున్న యువతులు



పెద్దికి గొర్రెపిల్లలను బహూకరిస్తున్న గొల్ల కురుమలు



మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

పెద్దకొర్పోలులో పల్లె నిద్ర



నెక్కొండ : రెండోవిడత పల్లె ప్రగతి యాత్రలో భాగంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం రాత్రి నెక్కొండ మండలం పెద్దకొర్పోలు గ్రామానికి చేరుకున్నారు. సర్పంచ్ మెండె పద్మ కుమారస్వామి ఇంట్లో పెద్ది సుదర్శన్‌రెడ్డి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు.

రేపు బాలుర ఐటీఐ క్యాంపస్‌లో జాబ్ మేళా..

పోచమ్మమైదాన్, జనవరి03: హైదరాబాద్‌లోని కాల్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఖాళీగా ఉన్న 20 స్టాఫ్‌నర్సుల పోస్టుల భర్తీకి ములుగు రోడ్డు ప్రభుత్వ బాలుర ఐటీఐ క్యాంపస్‌లోని ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో రేపు(శుక్రవారం) జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా ఉపాధి అధికారి మల్ల య్య తెలిపారు. జీఎన్‌ఎం/బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత పొందిన అభ్య ర్థులు అర్హులని, ఎంపికైతే రూ.16000 నుంచి 22000 వరకు వేతనం చెల్లిస్తారని వివరించారు. మేల్ బేసిక్ కేర్ ఆఫీసర్ పోస్టులకు టెన్త్+జీడీఏ/హాస్పిటల్ అనుభవం/ ఎంపీహెచ్ డబ్ల్యూ/ ఎంపీహె చ్‌ఏ/, ఏఎన్‌ఎం పాసై, 21 నుంచి 35 ఏళ్ల వయస్సున అభ్యర్థు లు అర్హులని, ఎంపికైతే రూ.10000 నుంచి రూ.12000 వరకు వేతనం చెల్లిస్తారని, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నంబర్ 9491648880లో సంప్రదించాలని సూచించారు.


కాలనీలో పర్యటిస్తున్న స్పీకర్


పార్కులో వాకర్స్‌తో మాట్లాడుతున్న స్పీకర్

వాకింగ్ చేస్తూ.. సమస్యలు వింటూ..

జిల్లా కేంద్రంలోని ఉద్యానవనంలో స్పీకర్ మధుసూదనాచారి మార్నింగ్ వాక్

భూపాలపల్లి టౌన్, జనవరి 03 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్‌కాలనీలో నిర్మించిన జయశంకర్ స్మారక ఉద్యాన వనంలో స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి బుధవారం మార్నింగ్ వాకింగ్ చేస్తూ అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు వింటూ అక్కడికక్కడే ఫోన్ల ద్వారా పరిష్కారానికి కృషి చేశారు. పార్కుకు వచ్చిన వాకర్స్, పిల్లలతో కాసేపు సరదాగా ముచ్చటించారు. ఉయ్యాలలో ఎక్కి ఊగుతూ గడిపారు. అనంతరం పార్కు పక్కనే ఉన్న కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపాలిటీ పాలకవర్గం, టీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.


పర్వతగిరిలో పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు మాతృమూర్తి ఎర్రబెల్లి ఆదిలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎర్రబెల్లి స్వగృహంలో నివాళులర్పిస్తున్న డిపూటీ సీఎం కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది


షఫీఅహ్మద్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు, నాయకులు

టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా షఫి

ఘనంగా సన్మానించిన ఉద్యోగులు, టీఆర్‌ఎస్ శ్రేణులు

దామెర, జనవరి 3 : టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామెర మండల గిర్దావర్ షఫీ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జాకిర్‌అలీ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. తన నియామకానికి సహకరించిన టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, నాయకులు రాజేందర్, సుబ్బారావు, సురేందర్, రాజేశ్‌కుమార్, జగన్మోహన్, రత్నవీరాచారి, లక్ష్మణ్‌రావు, రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, సర్పంచ్ మల్లయ్య, ఎంపీటీసీ సుదర్శన్, నాయకులు నర్సయ్య, శంకర్, మోహన్, రాజేందర్, కృష్ణమూర్తి, నదానందం, కుమారస్వామి, రవి, సంజీవ, రాజు, వీఆర్వోలు రాజు, సతీశ్, ఐలయ్య, శ్రీనివాస్, నర్సింహులు, బాబు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్.. 5కే రన్..

వరంగల్‌ను పారిశుధ్య నగరంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్ ఆమ్రపాలి

నిట్‌క్యాంపస్, వరంగల్ 03 : స్వచ్ఛ సర్వేక్షన్‌లో వరంగల్ మహా నగరాన్ని దేశంలోనే అత్యుత్తమ పారిశుధ్య నగరంగా తీర్చిదిద్దడానికి ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం అని జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి కాట తెలిపారు. బుధవారం వరంగల్ మహా నగర సంస్థ ఆరోగ్య విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ నిట్ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ 5కే రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్-2018 ద్వారా కేంద్ర ప్రభుత్వం దేశంలోని 4041 పట్టణాల్లో పారిశుధ్యంలో ప్రజలను భాగస్వాములను చేయాలని సంకల్పించిందన్నారు. వరంగల్ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న అభివృద్ధి, ప్రజాసంక్షేమ పారిశుధ్య కార్యక్రమాలను అవగాహన చేసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ యాప్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన 24 గంటల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా కార్పొరేషన్ అత్యుత్తమ ర్యాంకు సాధించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. 1969 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా కూడా మన సిటీ స్వచ్ఛతను తెలియజేయవచ్చని అన్నారు. నగరంలోని 432 పాఠశాలలకు గాను 250 పాఠశాలల్లో విద్యార్థులతో స్వచ్ఛతా కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నగరంలో పబ్లిక్ టాయిలెట్స్, పెట్రోల్ బంకుల్లో ఆడ, మగవారికి వేర్వేరు టాయిలెట్లు నిర్మించినట్లు తెలిపారు. వరంగల్ మహానగరాన్ని ఇప్పటికే బహిరంగ మలవిసర్జన లేని నగరంగా (ఓడీఎఫ్) ప్రకటించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు నిట్ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించిన 5కే రన్‌లో పాల్గొన్నారు. అనంతరం నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో 5కే రన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు కమిషనర్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఆరోగ్య అధికారి రాజారెడ్డి, లక్ష్మారెడ్డి, లింగమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ డీఎస్ జగన్, పర్యాటకశాఖ అధికారి ఎం శివాజీ పాల్గొన్నారు,


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు


స్వయం సహాయక సభ్యులతో హిమాచల్‌ప్రదేశ్ బృందం

ఎలుకుర్తిలో హిమాచల్‌ప్రదేశ్ బృందం పర్యటన

గీసుగొండ, జనవరి 03 : హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఎస్ఆర్ఎల్ఎం ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల బృందం బుధవారం మండలంలోని ఎలుకుర్తి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వయం సహాయక సంఘాల పనితీరును అధ్యయనం చేశారు. తమ రాష్ట్రంలో 2003లో స్వయం సహాయక సంఘాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇక్కడ స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపులు, రుణాలు తీసుకునేందుకు పాటిస్తున్న నియమాలపై ఆరా తీశారు. ప్రభుత్వం సంఘాలకు అందిస్తున్న రుణాల వివరాలతో పాటు వాటిపై పడుతున్న వడ్డీ వివరాలు, తిరిగి చెల్లించే క్రమంలో సభ్యులు అనుసరిస్తున్న పద్ధతుల వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. వీటిని తాము కూడా అమలు చేస్తామని తెలిపారు. సందర్శించిన వారిలో నిర్మాల దేవి, మీనాక్షి, పులివెందర్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సీసీలు శోభ, ఎన్ఐఆర్డీ ప్రతినిధి రవీందర్‌రావు, ఎన్ఐవోస్ రేవతి పాల్గొన్నారు.



అయ్యప్ప పడిపూజలో భక్తులు

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

సంగెం,జనవరి 03 : మండలంలోని గవిచర్ల గ్రామంలో బుధవారం అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా ని ర్వహించారు. గ్రామానికి చెందిన లింగాల ర వీంద ర్‌రెడ్డి ఇంట్లో ని ర్వహించిన పడిపూజకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన అ య్యప్ప స్వాములు హా జరయ్యారు. అయ్యప్ప ల శరణుఘోషతో గ్రామం మార్మోగింది. కార్యక్రమంలో ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్ పాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

గీసుగొండ, జనవరి 03 : మండలంలోని ధర్మారం ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు బుధవారం మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలోని రోడ్లు ను శుభ్రం చేశారు. అలాగే స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని చెత్తాచెదారాన్ని తొలిగించి రోడ్లును శు భ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులను సర్పంచ్ కుమారస్వామి, సీఐ సంజీవరావు, ఎస్సై విఠల్ అభినందించినట్లు ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ ప్రకాశ్ తెలిపారు.



రోడ్లను శుభ్రం చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల, నమస్తేతెలంగాణ: పద్యశాలి సేవా సంఘం ట్రస్ట్ బోర్డు పరకాల ఆధ్వర్యంలో ము ద్రించిన 2018 క్యాలెండర్‌ను బుధవారం స్థా నిక పద్మశాలి భవన్‌లో ఆవిష్కరించారు. డాక్టర్ పోతా ని రాజేశ్వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా నాయకుడు వీరస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు 2017లో జరిగిన సంఘ కార్యక్రమాలపై నివేదిక చదివి వినిపించారు. 2018లో తీసుకోవాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమంలో కాశయ్య, లక్ష్మీనారయణ, వెంక టేశ్వర్లు, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

సంగెం,జనవరి 03 : చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన ఘటన మండలం లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండంలోని పల్లార్‌గూడ గ్రామపంచాయతీ పరిధిలోని వీఆర్‌ఎన్ తండాకు చెందిన గుగులోత్ లచ్చు కుమారుడు గుగులోత్ రవి (19) గత నెల 21న తల్లి గుగులోత్ భద్రమ్మ వ్యవసా య బావి వద్దకు వెళ్లనందుకు రవిని మందలించింది. దీంతో ఆగ్రహంతో తల్లి భద్రమ్మను కొట్టిన రవి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి పురుగుల మందు తాగాడు. తన చిన్నమ్మ బుజ్జమ్మకు తాను పురుగుల మందు తాగినట్లు చెప్పాడు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స కోసం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి తండ్రి గుగులోత్ లచ్చు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దీపక్ తెలిపారు.

నేడు బాలవికాస ఆధ్వర్యంలో వేడుకలు

గీసుగొండ, జనవరి 03 : ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో నేడు బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆనాథ పిల్లల సానుభూతి దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు పోగ్రాం ఆఫీసర్ లత తెలిపారు. జిల్లాలోని ఆరు మండలాలకు చెందిన 14 వందల మంది విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తూ, ప్రతీ సంవత్సరం వారి పుట్టిన రోజు వేడుకలను బాలవికాస ఘనంగా నిర్వహిస్తోందని అన్నారు. వీరితో పాటు మరో నాలుగు వేల మంది ఆనాథ మహిళలు కూడా ఈ వేడకల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈ వేడుకలు గంగదేవిపల్లిలో జరుగుతాయన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

దుగ్గొండి, జనవరి03 : బెల్ట్ షాపులపై పోలీసుల బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో జోరుగా నడుస్తున్న అక్రమ మద్యం దుకాణాలపై దుగ్గొండి ఎస్సై ఊరడి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు బెల్ట్‌షాపుల యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బెల్ట్‌షాపులను నిర్వహిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో పోలీస సిబ్బంది పాల్గొన్నారు.

గుంత తీశారు..
పూడ్చడం మరిచారు..

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు

నర్సంపేట రూరల్ : మండలంలోని రాజపల్లి గ్రామ ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పనుల్లో భాగంగా అధికారులు గుంత తీయించారు. కానీ పూడ్చడం మరిచారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంత పూడ్చాలని పలుమార్లు మిషన్ భగీరథ అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. మండలంలోని రాజపల్లి గ్రామంలో రెండు నెలల క్రితం మిషన్‌భగీరథ పైప్‌లైన్ నిర్మాణం కోసం ప్రధాన రహదారిని ఆనుకుని గుంతలు తీయించారు. అక్కడి నుంచి పైప్‌లైన్ నిర్మాణాన్ని ఇదే గ్రామంలోని మిషన్‌భగీరథ వాటర్‌ట్యాంక్‌కు కలిపారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు రోడ్డుకు సమీపంలో మిషన్‌భగీరథ కాలువ తీసి నెలలు గడుస్తున్నా కాలువను పూడ్చకపోవడంతో వృద్ధులు, పిల్లలు కాలువపై నుంచి దాటలేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు సమీపంలో కాలువ తీసిన సిబ్బంది వెంటనే పూడ్చివేయకపోవడంతో కాలువ దాటే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గుంతల పక్కనుంచే ప్రైవేట్ స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాలు సైతం వెళ్తాయి.ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి తీసిన గుంతలను పూడ్చివేయించాలని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కోరుతున్నారు.



రాజపల్లి ప్రధాన రహదారిపై పూడ్చని గుంత, పైప్ లైన్ నిర్మాణం



అనిల్‌కు అవార్డు అందజేస్తున్న సంఘం సభ్యులు

అనిల్‌కు సావిత్రీబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు

శాయంపేట, జనవరి 3 : మండల కేం ద్రానికి చెందిన తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూరం అనిల్ రాష్ట్ర స్థాయి సావిత్రీబాయి పూలే అవార్డును బుధవారం అందుకున్నారు. అనిల్ గత ఏడాది అక్టోబర్ 11న ప్రపంచ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాసిన 'ఆమెను కాపాడుకుంటే అమ్మను కా పాడినట్టే' అన్న వ్యాసానికి సావిత్రీబాయి పూలే ప్రజాసంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు హ న్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డును అనిల్ అందుకున్నారు. ఈ సందర్భంగా తనకు అవార్డును అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సామాజిక రచయితల సంఘం బాధ్యులు అనిల్‌ను అభినందించారు.







సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

తెలంగాణ గురుకులాలు

దేశంలోనే ఆదర్శం

- విద్యారంగాన్ని బలోపేతం చేయడమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- మానవ వనరుల అభివృద్ధితోనే బంగారు తెలంగాణ
- విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం అవసరం
- 15రకాల వస్తువులతో ఆరోగ్య పరిశుభ్రత కిట్
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
- పర్వతగిరి కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థినులకు పంపిణీ

సంగెం (పర్వతగిరి) : విద్యారంగాన్ని బలోపేతం చేయడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. పర్వతగిరి మండల కేంద్రలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మోడల్‌స్కూల్ విద్యార్థినులకు బుధవారం ఆయన ఆరోగ్య పరిశుభ్రత కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పర్వతగిరి కేజీబీవీలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, మరుగుదొడ్లు, వంటగది, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్‌లో సామగ్రి చిందరవందరగా పడేయొద్దని, శుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేకాధికారిణి శ్రీదేవికి సూచించారు.

అనంతరం నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సమైక్య పాలకులు తెలంగాణ ప్రాంతంలో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని అన్నారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కొత్తగా 544 గురుకులాలను ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 296 గురుకులాలు మాత్రమే ఉండేవని, ఇప్పుడు కేసీఆర్ మూడేళ్లలో 544గురుకులాలను ఏర్పాటు చేసి దేశంలోనే తెలంగాణ గురుకుల వ్యవస్థను ఆదర్శంగా నిలిపారన్నారు. 475 కేజీబీవీలు, 194మోడల్‌స్కూళ్లు, 840 గురుకులాలతో కలిపి మొత్తం 1500గురుకుల పాఠశాలల్లో ఎనిమిదిలక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజనంతో అందుతుందన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్లలోని విద్యార్థినులకు మూడు నెలలకోసారి 15రకాల వస్తువులతో ఆరోగ్య పరిశుభ్రత కిట్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. వీటికోసం ప్రభుత్వం ఏటా రూ.15 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు.

జనవరి 1నుంచి కొత్త మెనూ ప్రకా రం భోజనం అందించాలని సూచించారు. నెలకు నాలుగు సార్లు చికెన్, రెండుసార్లు మటన్, గ్రుడ్లు, రాగి మాల్ట్, నెయ్యి ఖచ్చితంగా పిల్లలకు అందించాలన్నారు. కేజీబీవీకి సోలార్ ఫెన్సింగ్, కలర్‌టీవీని ఏర్పాటు చేయాలని ఈఈ రవీందర్‌రావును ఆదేశించారు. మోడల్‌స్కూల్‌లో ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను, వేడి నీటి సౌకర్యాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. 'నేను పేదవాడినని, ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుని రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్లతో డిప్యూ టీ సీఎంను అయ్యాను. మీరు కూడా ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదిగి పర్వతగిరికి పేరు తీసుకురాలి' అని విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని పదో తరగతి విద్యార్థులు 10/10జీపీఏ సాధించి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలన్నారు. కేజీ టు పీజీ వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. జేసీ హరిత మాట్లాడుతూ.. గురుకులాల్లో చదువుకునే బాలికలకు ప్రభుత్వం ఐజింగ్ కిట్స్ ఇవ్వడం గొప్ప నిర్ణయమని జేసీ హరిత అన్నారు. ఆడపిల్లల తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్జేడీ రాజీవ్, డీఈ వో నారాయణరెడ్డి, ఆర్డీవో మహేందర్‌జీ, ఎంపీపీ రజిత, జెడ్పీటీసీ శైలజ, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ రమేశ్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రతన్‌రావు, సోమేశ్వర్‌రావు, జితేందర్‌రెడ్డి, యుగేందర్‌రావు, ఎంఈ వో అజామొద్దీన్, కేజీబీవీ ప్రత్యేకాధికారి శ్రీదేవి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, వర్ధన్నపేట ఎంపీ పీ మార్నేని రవీందర్‌రావు, డాక్టర్ పరంజ్యోతి పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు


నిట్‌లో ఇంటరాక్టివ్ ల్యాబ్ ప్రారంభం

నిట్‌క్యాంపస్: అధ్యాపకుల్లో బోధనా సామర్థ్యాలను పెంపొందించేందుకు కేంద్రప్రభుత్వ సహకారంతో నిట్‌లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్, ల్యాబ్‌ను డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు బుధవారం ప్రారంభించారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిట్‌లలో బోధనా సామర్థ్యాల పెంపునకు రూ.25కోట్లను కేటాయించగా, నిట్‌కు 1.5కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. దా ని ద్వారా ఏకకాలంలో 250మందితో సదస్సు నిర్వహించేం దుకు వీలుగా వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతుల ద్వారా అధ్యాకులకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీన్‌లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్ రమణారావు

లక్ష్మీనరసింహుడికి పుష్పయాగం



స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు

గీసుగొండ : లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం అర్చకుకు స్వామి వారికి పుష్పయాగాన్ని కన్నుల పండువగా జరిపించారు. భక్తులు కాలినడకన గుట్టపైకి వచ్చి లక్ష్మీనరసింహుడిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. భక్తుల కోలాహలం నడుమ ఆలయ పరిసరాలన్నీ స్వామి వారి నామస్మరణతో మార్మోగాయి. నేడు స్వామి వారి ఉరేగింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు.



స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు